Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 2-11-42 * No. 193

315467

చలికాలంలో శత్రువుపై దెబ్బతీయ రష్యా సన్నాహాలు

మాస్కోకు పడమట 250 మైళ్ళ యుద్ధముఖమున విజృంభించు సంకల్పం

స్టాలినుగ్రాడులో జర్మను దాడులు బలహీనమగుచున్నవి

నగరములో కొన్నివీధులను రష్యనులు స్వాధీనపరచుకొనిరి

మాస్కో, నవంబరు 1:—

స్టాలినుగ్రాడు యుద్ధములో మరల మార్పు గోచరమైనది. శత్రు దాడులు పలుచబడినవి. శత్రువు ఎక్కువ సైన్యమును ఉపయోగించుటలేదు.

శీతకాల సమరసన్నాహములు

బర్లిను, నవంబరు 1:—

చలికాలములో మాస్కోకు 250 మైళ్ల పడమర శత్రువుపై బలమైన దెబ్బ కొట్టు నిమిత్తం, సుఖించి, రెజెవు, టూరోపిట్జు ప్రదేశములలోను వాల్డాయి కొండలవద్దను ప్రసిద్ధ మగు రష్యను సైన్యములు చేరియున్నట్లు జర్మనువార్తాసంఘము తెలిపెను టూరోపిట్జుకు దక్షిణమున వారి తుపాకి సయినికదళము లున్నవి. జర్మనుసేన లున్న వైపుకు రష్యనుపురోగామిదళములు కందకములు త్రవ్వుట మొదలగు కార్యములను ప్రారంభించెను.

రష్యనులు కావలసినంత సైన్యమును సప్లయిలను వెనుకనుండి పంపుటకు బ్రహ్మాండమగు యేర్పాట్లు గావించుకొనియున్నట్లు రెడ్‌స్టార్ అను రష్యనుపత్రిక వెల్లడించెను.

స్టాలిన్గ్రాడు రంగము

మాస్కో, నవంబరు 2:—

రాయిటరు ప్రత్యేకవిలేఖరి స్టాలినుగ్రాడు స్థితిగతులను ఇట్లు వివరించుచున్నాడు:—

"కడచిన 24 గంటలలో నగరములో ఫ్యాక్టరీలప్రదేశంలో జర్మనులు పెద్ద ఎత్తున ప్రారంభించిన దాడి అప్పుడే విఫలమైనది. ఇక్కడ వీరి యుద్ధధాటి క్షీణించుచున్నదని చెప్పవచ్చును. గురువారం వరకు 30 వేల సేనను ఉపయోగించుచున్న వీరు ఇప్పుడు కొలదిపటాలములను మాత్రమే ఉపయోగించుచున్నారు. రష్యను విమానములు బాంబులు వేసి వీరి ఫిరంగులవరుసలను ధ్వంసము చేయుటవల్ల వీరి ఫిరంగి సంఖ్యకూడా ఇప్పుడు తగ్గినది.

విమాన పోరాటము

విమానముల పోరాటము మాత్రము బాగా తగ్గలేదు. విమానముల నుండి బాంబులు వేసి నగరమును ధ్వంసము చేయుటయే సాధ్యమని జర్మనులు తలచుటవల్ల రోజూ తప్పకుండా 50 దగ్గర నుండి 100 బాంబరు విమానములవరకుపంపుచున్నారు. తూర్పునుండి వాల్గామీదుగా రష్యనులకు సప్లయిలు కొనివచ్చు బోట్లపైన తప్పితే సైనిక ప్రాముఖ్యముకల లక్ష్యములమీద శత్రువిమానములు దృష్టి కేంద్రీకరించుటలేదు. ఎంతసేపటికి పౌరజనమును రెచ్చగొట్టుటే ఉద్దేశ్యమైనట్లు కనబడుచున్నది.

జర్మను సప్లయిల ధ్వంసం

రష్యను విమానములు బలము కూడతీసికొని తగిన జవాబు చెప్పగలుగుటకు ముఖ్య విశేషము ఇంతవరకుకన్న ఇప్పుడు రష్యను విమాన సంరంభము హెచ్చినదనిచెప్పవచ్చును. బాంబులు వేసి నగరమును హింసింపదలచు శత్రు సైమానికులను తరిమివేయుట మాత్రమే కాక వేరొక ముఖ్య కార్యమును కూడ ఇవి నిర్వహించుచున్నవి. వాల్గామీదుగా నగరములోని రష్యనులకు వచ్చు సప్లయిల విధ్వంసమునకు శత్రు విమానము లెంత పాటుపడుచున్నవో రష్యను విమానములు డాన్‌నది మీదుగా నగరములోని జర్మనులకు సప్లయిలు రాకుండ నాశన మొనరించుటకు అంత కన్న ఎక్కువ శ్రద్ధాసామర్థ్యములతో ప్రయత్నించి ఫలితము గాంచుచున్నవి. అంతేకాక స్టారోమ్నిన్ అను పేరుగల వారి వైపు బాంబరులు చుట్టు ప్రక్కలనున్న శత్రువిమానాశ్రయముల పని పట్టించెను.

నవంబరు 1 వ తేదీతో ఆఖరైనవారంలో 202 శత్రు విమానములను 128 రష్యను విమానములను కూలినవి.

జర్మను విమానముల లోటు

మాస్కో, నవంబరు 1:—

ఇతర రంగములనుండి విమానముల నన్నిటిని తెచ్చుటవల్లనే శత్రువు స్టాలిన్గ్రాడులో ఆట ఆడ గలుగుచున్నాడు. అట్లు చేయకున్నచో స్టాలిన్గ్రాడులో ఇప్పటియన్ని జర్మనువిమానము లుండజాలవు. ఇచ్చట వాడునిమిత్తం ఇతరరంగములలో విమానములు లేకుండ చేసికొనుట శత్రువుకు ఎప్పటికిని శ్రేయస్కరముకాదు. వరోనెజు రంగంలో శత్రు విమానదాడులు లేనేలేవు.

జర్మనుసేనలు స్తంభించుట - రష్యను పురోగమనం

స్టాలిన్గ్రాడు నగరంలో యుద్ధము జరుగుచున్న ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశంలో ప్రస్తుతస్థితి ఏమనగా జర్మనుసేనలు స్తంభించినవి. రష్యనులు ఒక చోట పురోగమనము సాగించిరి. కొన్ని వీధులను తిరిగి పట్టుకొనగలిగి రని స్వీడెను నుండి కబురు తెలిసినది."

రష్యను ప్రకటన

మాస్కో, నవంబరు 2:—

రష్యను ప్రకటనలో ఈక్రింది విశేషములు కలవు:—

"నగరములో ఉత్తరభాగమున కొన్ని చోట్ల రష్యనులు తిరుగుదాడుల ఫలితంగా ముందుకు పోసాగిరి. సకలసన్నాహములు చేసికొని ఒకఫ్యాక్టరీపైకి ఎత్తికచ్చిన శత్రు సేనను యథాస్థానమునకు తరిమివేసిరి.

నగరములో దక్షిణభాగమున ఒక రష్యను సైనికదళము శత్రురక్షణలను భేదించి ఫిరంగిగుండ్ల ప్రయోగముచే రెండు శత్రు సైనికదళములను హతముచేసెను.

నగరమునకు ఉత్తరమున ఒకచోట రష్యనులు బలమైన రక్షణలు ఏర్పాటుచేసికొనిరి.

నగరమునకు దక్షిణమున ఒకకొండను ఒక నివాసస్థానమును జర్మనులు పోగొట్టుకొనిరి."

2½ లక్ష శత్రుసేనలను బలిగొన్న స్టాలినుగ్రాడురంగం

మాస్కో, అక్టోబరు 31:—

రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

స్టాలినుగ్రాడు ఇంకను పోరాడుచునే యుండగలదు. ఇప్పటికి మూడుమాసాల నుండియు జర్మనులు యీనగరముకొరకై యుద్ధముచేయుచునేయున్నారు. కొత్తజర్మను సేనలు నిరంతరముగా మహాప్రవాహంగా వచ్చిపడుచునేయున్నవి. రష్యా రాజ్యములోని యీ దక్షిణ భాగంలో 100 జర్మను డివిజనులు (అనగా సుమారు 20 లక్షలసేన)కలదు. అందులో శ్రేష్ఠమైన ప్రశస్తమైన జర్మను సైనికులు 3 లేక 4 లక్షలమంది ఒక్క స్టాలినుగ్రాడు నగరముపద్దనే చేరి పోరాడుచున్నారు. ఈ జర్మనుసేనలో జర్మనీకి సప్లయిలు చేయబడినయితరరాజ్యాలతాలూకు సైన్యములుకూడా కలవు.

శవముల రాసులు

ఇచట హతులగుచున్న సైనికుల సంఖ్య అపారముగానున్నది. శవముల రాసులుమిట్టలు గట్టులుగా పడియున్నవి. ఒకొక్కరోజునజరిగిన యుద్ధములో ఒక జర్మను డివిజను సేన (అనగా రమారమి 20 వేల మంది జర్మను సైనికులు) నాశనమైరి. ఈ ప్రకారంగా రోజు కొక డివిజనుసేన స్టాలినుగ్రాడు యుద్ధములో కొన్ని దినములవరకు నాశనమైనది. గత 3 మాసముల నుండియు స్టాలినుగ్రాడు యుద్ధంలో జర్మనులకు 2½ లక్షలసైన్యం నాశనమైనదనుటలో అతిశయోక్తి ఏమియునులేదు.

అగ్నివర్షము

ఉభయపక్షములున్న అనుట కురిపించిన అగ్నివర్షమునస్మరిస్తే ఆ నగరంలో మానవమాత్రు డెవడును ప్రాణాలతో ఉండగలడా అని తోచుచున్నది. అట్లయినను, రష్యను సైన్యము స్థిరస్థాయిగా పోరాడుచునేయున్నది. అతి ఘోరంగా పోరాటంజరిగిన దినములలో జర్మనులు ఆనగరంమీద 2 వేల విమానాలను ప్రయోగించి పోరాడిరి. 1500 మొదలుకొని 2 వేల వరకు జర్మను ఫిరంగులను ఆనగరముమీద బారుచేసికాల్చిరి. మాస్కోనగరముపద్ద జరిగిన యుద్ధముమాట యటుంచిచూచినయెడల, స్టాలినుగ్రాడునగర సమరమునకు సాటి యింకొకటి కానరాదు. ఇంతవరకున్న స్టాలినుగ్రాడు యుద్ధపర్యవసాన మేమియు కన్పించుటలేదు. కాని యుద్ధతంత్రములో రష్యాకు కావలసిన ఫలిత పర్యవసానము, జర్మనీకి ప్రతికూలంగా రష్యాకు అనుకూలంగా సాధింపబడినది.

"చైనా స్వాతంత్ర్య విజయానికి బంగారంవంటి అవకాశం"

ప్రత్యేకహక్కుల విసర్జన గూర్చి చాంగ్ కైషేకు ప్రకటన

చుంకింగు, నవంబరు 1:—

జెనరలు చాంగ్‌కైషేకు నేడు (ఆదివారం) చైనా పార్లమెంటులో మాట్లాడుతూ బ్రిటను అమెరికాలు చైనాలో తమకు గల ప్రత్యేకపు హక్కులను తమంతట దామే వదలుకొనిరని చెప్పిరి.

వారింకను యిట్లు చెప్పిరి:—

"మనము చైనాదేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోటాని కిప్పుడు బంగారంవంటి అవకాశం లభించింది. మనం రానున్న మహాయుద్ధోద్ధతికై సర్వప్రయత్నములు జేసి సంసిద్ధులమై శత్రుదాడి నెదుర్కొనుటకు మిత్రమండలి జరుపుచున్న పోరాటమున మన బాధ్యతలను నిర్వర్తింపవలెను."

కాకసస రంగం

నాల్చిక్‌లో రష్యను తిరోగమనం

మాస్కో, నవంబరు 1:—

కాకసస తూర్పుభాగమున నాల్చిక్ ప్రదేశంలో రష్యనులు శత్రువును చాలా సేపు ఎదిరించి చివరకు వెనుకకు తగ్గిరి. వెనుకకు తగ్గుటకు ముందు ఘోరంగా యుద్ధము జరిగెను. 40 టాంకులతోను విమానములతోను వచ్చిన శత్రుసేనను చాలాసార్లు రష్యనులు మళ్లించిరి. కాని మొండి పట్టుదలతో అది తిరిగి ముందుకువచ్చెను. 600 మంది జర్మను సైనికాధికారులను సైనికులను మరణించి యుందురు. నష్టమునకు లోనైనను ఒకబస్తీలో జర్మనులకు ప్రవేశం చిక్కినది. క్రమముగా క్రొత్తసేనలు వారివి ఇక్కడికి వచ్చుటవల్ల వారిదే అధిక సంఖ్య యగుచున్నది. వారి కిచ్చట చేకూరిన స్వల్ప విజయముల కింతకన్న వేరే కారణములేదు.

జర్మను సప్లయిలు సేనలు వచ్చుటకు మంచిరోడ్లు

నాల్చికుకు జర్మనులు వచ్చు మార్గమున మంచిరోడ్లుండుటవల్ల వారిసేన లత్యధికముగా రాగలుగుచున్నవి. తూర్పునుండి నాల్చికుకు రష్యను సైన్యము రావలసిన మార్గము సరియైనది కాదు. జర్మను సప్లయిమార్గమును వీలయినంతవరకు రష్యనులు ధ్వంసము చేయుచున్నారు కాని ఆ ప్రయత్నము ఇంతవరకు ఎక్కువ ఫలకారి కాలేదనియే చెప్పవలెను.

టుయప్సీవద్ద రష్యను విజృంభణ

కాకసస పడమటిభాగమున నల్లసముద్ర తీరమున గల టుయప్సీకి ఈశాన్యమున రష్యనులు మంచుతో నిండిన కాకసస పర్వతముల కనుమలగుండ పోయి మరికొన్ని శత్రుసేనలను పూర్తిగా చుట్టుముట్టిరి. నవరాసిస్కుకు తూర్పున రష్యనుసేనల వెనుకకు చేరుకొనుట శత్రుప్రయత్నము. ఆ ప్రయత్నమునకు నిరోధము చాలా ఎక్కువగా నున్నది.

లెనిన్గ్రాడు రంగం

రష్యను సైనిక సంస్థలను దాటి ఒక బస్తీలో జొరబడుట కుద్దేశించిన శత్రుసేనకు మంచిపరాభవము సంప్రాప్తమైనది.

రష్యనుగోరిల్లాదళములు

తొంగ్రవేటుగా యుద్ధము చేయు రష్యను సైనిక దళములు యూక్రేనులో జర్మను సప్లయిలతో నిండియున్న రైళ్లను ఐరింటిని పట్టాలనుండి పడగొట్టెను.

ఇంగ్లాండువై శత్రుదాడి

లండన్, నవంబర్ 1:—

నిన్నరాత్రి ఇంగ్లాండు ఆగ్నేయభాగంలో శత్రుదాడి జరిగినట్లున్న, చాలచోట్ల బాంబులు వేసినట్లున్న, నష్టమేమిన్ని కలుగ లేదనిన్ని, కొద్దిమంది చనిపోయిరనిన్ని, నాలుగు శత్రువిమానములు నాశము చేయబడినట్లును విమానశాఖ ప్రకటనలో గలదు.

టర్కీ తాటస్థ్యము

(*)

ప్రెసిడెంటు ఇనేనూ ప్రకటనము

యుద్ధానంతరము అన్నిదేశాల స్వాతంత్ర్యము అంగీకరింపబడునను సూచన

లండన్, నవంబరు 1:—

నేడు టర్కీదేశపార్లమెంటుసభను ప్రారంభించుచు ప్రెసిడెంటు ఇనేనూ ఈ క్రింది విధముగా చెప్పెను:—

ఈసంవత్సరము ప్రపంచయుద్ధము అనేక దేశములకు వ్యాపించి, కాని ప్రతిదేశము స్వతంత్రముగా జీవించుహక్కు యుద్ధానంతరము అంగీకరింపబడును.

ఈ సిద్ధాంతమునకే మనము నిరంతరముగా ప్రయత్నించి యుంటిమి. ఈ ఘోర యుద్ధానంతర మీ సిద్ధాంతము ప్రపంచములో నన్నిదేశములకు వర్తింపబడును.

1943 సం॥ లో యుద్ధ మింకను ఘోరమగు సూచనలు కనబడుచున్నవి.

టర్కీ తాటస్థ్యము

రాబోవు సంవత్సరము దేశీయ విషయములలోను, అంతర్జాతీయ విషయములలోను మనము, మన జాతీయ కార్యవిధానమును నిష్కపటముగా ననుసరించి, మన దేశమును యావచ్ఛక్తుల రక్షించెదము. మనము చేసికొని యుండిన ఒప్పందములను, మిత్రత్వములను మనము నిష్కర్షగా పాటించెదము. మనదేశము ఎట్టి చిక్కులలోను తనుల్కానకుండ అన్ని విధముల ముందుజాగ్రత్త వహించి యుండెదము. జాతీయ సభగూడ యీ పద్ధతినే అవలంబించుచో, మన తాటస్థ్యమువలన మనదేశమునకు అపరిమితమైన లాభము కలుగును. ఆరోజున కార్యోజు తీవ్రతమమగుచున్న యీ యుద్ధమువలన మన కెట్టి అనర్థము కలుగదు. మన ఋజుపద్ధతివలన కలుగులాభములను యుద్ధము చేయుచున్న దేశములన్నియు బాగుగా గ్రహించునని మన మెరుంగుదుము.

యుద్ధ నిర్వహణం

లోపభూయిష్ఠంగాఉంది

వెండెలు విల్కీ ప్రకటన

న్యూయార్కు, నవంబరు 1:—

వెండెలువిల్కీగారు శనివారం పత్రికలలో ఒక ప్రకటనజేయుచు నిట్లు చెప్పిరి:—

"రోజుకురోజు పరిపాలనలో దక్షత, స్థైర్యంతో గూడిన నాయకత్వం లోపించినట్లు స్పష్టమవుతున్నది. సుస్థిరప్రభుత్వాన్ని తలదన్ని దుష్టమార్గాలవలంబిస్తున్న విషీ ప్రభుత్వాన్ని అంగీకరించుటంకన్న యిందుకు వేరే నిదర్శన మక్కరలేదు. పరిపాలనా నిర్వాహకులు యుద్ధశాంతిసమస్యలనువిషయంలో నేడుస్పష్టంగా కనబడుతున్న అంశాలను గమనిస్తు భావిదృష్టితో వీక్షించకుండాపూర్వ సిద్ధాంతాలనే ఆదర్శంగా బెట్టుకోటంవల్ల సరియైన మార్గంలో నడువలేకున్నారు. ఈదేశంలోను, యితరదేశాలలోను పరిస్థితు లేవిధంగా ఉన్నయ్యో పరిశీలించినవారికవరికైనను, మన యుద్ధకార్యనిర్వహణం తికమకగా ఉన్నదనిన్ని, చాల విధముల లోపభూయిష్ఠంగా ఉన్నదనిన్ని తెలియకపోదు."

ప్రపంచ పునర్నిర్మాణం

న్యూజీలాండు మంత్రి నాషు సూచనలు

న్యూయార్కు, నవంబరు 1:—

వాషింగ్టనులో న్యూజీలాండు మంత్రిగా నున్న డబ్లియు. నాషుగారు శనివారం ఒక సభలో మాట్లాడుతూ ప్రపంచ పునర్నిర్మాణ సమాలోచక సంఘమును స్థాపించవలెనని ప్రోత్సహించిరి. నాషుగారింకను యిట్లు చెప్పిరి:

"రాయలువిమానదాడులతో జర్మను ప్రజల చిత్తస్థయిర్యము తప్పకుండా చెడిపోతున్నది. హిట్లరు వాగ్దానాలను నమ్మనట్టి స్థితిగూడా వస్తున్నది. అందువల్ల జర్మను ప్రజలపై నాజీప్రచారఫలితాలను తగ్గించటానికిన్ని మనకవకాశం కలుగును. మిత్రమండలి విజయంబొందిన తరువాత ప్రపంచంలో అందరున్ను సంతుష్టితో జీవితమును గడుపుటకు పనిజేయుటకే సర్వవిధముల దోడ్పడు నని స్పష్టముగా అందరికిని నాటునట్లు దెలుపవలెను.

కడపటి వార్తలు

అహమ్మదాబాదు, నవంబరు 2:—

ఈ ఉదయం విక్టోరియా తోటలో ఒక నాటుబాంబు బద్దలయ్యెను. ఎవరికి గాయాలు తగలలేదు. నష్టమేమిన్నీ కలగలేదు.

ఇవ్వాళనే సెలవుల తరువాత గుజరాతీ కాలేజి ప్రారంభం, విద్యార్థులంతా కాలేజి యెదుటచేరి కొంత నష్టం కలుగజేసిరి. పోలీసువారు వచ్చి ఆపరిసరాల కాపలా ఉన్నారు.

అమ్రోటీ, నవంబరు 2:—

పోలీసువారు నష్టరి రేడియోసెట్లను పట్టుకొనిరి.

న్యూయార్కు, నవంబరు 2:—

అమెరికా కోశాధికారి హెన్రి మార్గెన్థ్యూ గతరాత్రి యిక్కడికి తిరిగి వచ్చిరి. ఆయన ఇంగ్లాండులో అక్టోబరు 17 వ ప్రెజిడెంటుపనిమీద ఉండెను. లండనులో పదిరోజులు గడపిరి. ఇతరదేశాలలో మొత్తం మూడువారాలుండిరి.

(3-వ పేజి చూడుడు)



పరిరక్షితమైన శరీరమునగా ఆరోగ్యముగా నుండుట

మీ శరీరములో శక్తి అన్నిసమయము అతిశీఘ్రముగా నుండును. ఉత్సాహము పోయి మనసు చేదుపడుతుంటుంది. అతి సులభముగా జలుబులు, చిన్నచిన్న దెబ్బలు చేయును. అప్పుడు మీరు, వాటర్‌బరీస్ కాంపౌండుమందుపుచ్చుకొనుట లాభకరము. అది మీ ఆరోగ్యపరిస్థితిని, శరీరము నందలి బలమును, శక్తిని చేయుటకు తోడ్పడి, జీవనవంతులుగా చేయును. మంచి ఆరోగ్యమునకు నేటినుండే అనుదినము వాటర్‌బరీస్ సేవించుట ప్రారంభింపుడు.

వాటర్‌బరీస్ కాంపౌండు
మిమ్ముల ఆరోగ్యవంతునిగా నుంచును.

నాయుడు వేట

నాయుడుపేట మరియు పరిసరగ్రామాలలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయింపుటకు శ్రీ కోటూరి అల్లెయ్యగారిని తి 1-11-42 నుండి మా న్యూస్ ఏజంటుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అమ్మకము

మాతాలూకు బెజవాడ శ్రీ రుక్మిణీ బాయిల్డురయిస్ & ఆయిల్ మిల్సులో పనిచేయుచున్న యాండ్రసన్ యక్ స్పిల్లర్లు రెండున్నూ యిరువది స్టేట్లుగల ఫిల్టరుమీనను ఒకటిన్నీ అమ్మకమునకు సిద్ధముగా వున్నవి. కావలసినవారు ఈక్రింది అడ్రసుకు వుత్తర ప్రత్యుత్తరములు జరుపవలెను. సదరు మీనను 9-12-42 తేదికి స్వాధీనముచేయబడును.

బెజవాడ, 24-10-42. | బచ్చు శేషయ్య & సన్సు. బెజవాడ.

MATRIMONIAL

ఆర్యవైశ్యకన్యా వితంతువు, మద్రాసులోని గొప్ప కుటుంబమునకు చెందినది, రు. 7,000 నగలు, 24 సం॥ముల వయస్సుగలది—తగిన ఆస్తిగాని, జీతముగాని కలిగి, అవివాహితుడైనట్టి లేక పిల్లలులేక భార్యావియోగుడైనట్టి, ఆర్యవైశ్యయువ వివాహమాడ గోరుచున్నది.

తుం. భా. గుప్త,
23, తనికాచలంకెట్టిరోడ్డు,
త్యాగరాయనగరు, మద్రాసు.

నోటీసు

గుత్తి డి॥ ము॥ కోర్టులో
O. P. 25/42.

అర్జీదార్లు:-J. పీరాసాబు, (2) T. బాషా మొదీన్‌సాబు.

చనిపోయిన టి. బాషాసాబుకు రాతన్ల బాకీలను గురించి Succession Certificate కు అర్జీ వుంచబడినది. ఆక్షేపణ వున్నవారు పైకోర్టులో 19-11-42 హాజరుకావలెను.

ఆర్. నంజుండరావు,
అర్జీదార్ల వకీలు, 1-11-42.

వేలంనోటీసు

ఏలూరు పవరుపేట కాపురస్థుడు కోసూరి ఆదెయ్య కుమారుడు సత్యం మావద్ద బంగారంవస్తువులు, వెండివస్తువులు వీటిలో కొన్ని జబ్బు బంగారంవస్తువులున్నూ, కట్టువస్తువులున్నూ తాకట్టువుంచి రు 1,200 లు మారు అప్పుతీసుకుని యెక్కడికో పరారి అయినాడు. మేము యెన్ని నోటీసులు యిచ్చినప్పటికి అమలు జరుగనందున సదరు వస్తువులు యీ నెల 15-11-42 తేదిన ఏలూరులో మా కొట్టువద్ద బహిరంగముగా వేలం వేయబడును. గాన కావలసిన వారు వచ్చి పాట పాడుకోవచ్చును.

శేటు మంచాజి ప్రేమ్‌చంద్ కంపెనీ,
ఏలూరు.

ప్రకటన

గౌ కుమారుడు బచ్చు సుబ్బారావు రుస్సహవాసములచల్ల యింట నుండక రిజాలాగా తిరుగుచూ యున్నాడు. లోకులవద్ద దుర్వినియోగము నిమిత్తం ఋణములు చేస్తూ యున్నట్టు తెలియుచున్నది. అతనికి మేము ఎవరము ఎన్నిసార్లు మంచి నడతలో యుండమని చెప్పినను మానలేదు. అతని వయస్సు 17 సంవత్సరములు. నా ఆస్తులు యావత్తు నా స్వార్జితము అయి ఆ ప్రకారము పరిగణింప బడుచున్నవి. నా కుమారుడు బచ్చు సుబ్బారావునకు ఎవరు ఏమి యిచ్చినను నా పూచీలేదు, అనిన్ని నా ఆస్తులు వేటియందు అతనికి హక్కులేదనిన్ని యిందుమూలముగా ప్రకటించబడినది.

పెద్దాపురం, 31-10-42. } బచ్చు గురుమూర్తి.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమున్నబు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ఆశ్వయుజ బ॥ దశమి 1942 సం॥నవంబరు 3 మంగళవారం

మం॥ వ రా 11-17 ముఖ వ 3-41 వర్జ్యం రా 12-7 మొ 1 48 కు.

బ॥ ఏకాదశి నవంబరు 4 బుధవారం

బు॥ ఏ రా 11-48 పూర్వ సా 4-55 వర్జ్యం రా 12-21 మొ 2-0 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ నవంబరు 2 తేది సోమవారము

యుద్ధగతి

గతవారపు యుద్ధసంఘటనల గాంచినచో, శీతకాలము మిత్రమండలికి శుభావహముగనే ప్రారంభమైనటుల చెప్పవచ్చును. ఈ సంఘటనలలో ముఖ్యముగ సోలమన్ దీవుల యుద్ధమును, ఈజిప్టు దండయాత్రను, స్టాలిన్‌గ్రాడు పోరాటమును పేర్కొనదగియున్నవి. వీనిలో నొక్కొక రంగముయొక్క ఫలితములపైనను, సంగ్రామపు భవిష్యత్తు చాలవరకాధారపడియున్నదనుట అతిశయోక్తి గాదు. అట్టిచో, ఈ రంగములయందు దింకను పూర్తి విజయములు లభింపక పోయినను, మిత్రరాజ్యములు తమదే పైచేయిగ నిలుపుకొనగల్గుట, తక్కువ కార్యము గాదు.

వీనిలో, సోలమన్ దీవులయందు అమెరికా—జపాను నౌకావిమాన దళములకు పదిరోజులుగ జరుగుచున్నపోరాటము, అమెరికనులకును మిత్రరాజ్యములకును గూడ చాల ఆందోళన గలిగించుచుండెను. జపాను నౌకావిమాన దళము లిచట విజయమంది సోలమన్ దీవులలో తమ ఆధిపత్యమును నెలకొల్పుకొనిన యెడల, పసిఫిక్ ప్రాంతమున ఇపుడిపుడే తిరిగి కోలుకొనుచున్న మిత్రనౌకాబల ప్రాబల్యమునకు గొడ్డలిపెట్టుగ నుండెడిది. జపాను గర్వమున కిక పట్టపగ్గము లుండెడివిగావు. అమెరికనులైమానికుల ధైర్యసాహసముల వలన నిపుడట్టిస్థితి తప్పినది. జపాను నౌకాదళ మిపుడు, గడాల్‌కనార్ దీవి పరిసరముల వీడి, మరలిపోవుట వలన, జపాను తాత్కాలికముగ నైనను పరాజయము నంగీకరించినటులైనది. కాని ఈసందర్భమున ఉభయబలములును గూడ తీవ్రమగునష్టములకు గురి గాకుండ తప్పించుకొనగలుగ లేదు. అందు ముఖ్యముగ అమెరికా విమానవాహకనౌకను గోల్పోవుట శోచనీయము. కాని నష్టములకు సిద్ధపడకుండ విజయముల నందుట సాధ్యము గాదు. కర్నలు నాక్సు గారు నుడివినటులు, ఇంతవరకచట జరిగినపోరాటము, మొదటిరంగము మాత్రమే. జపాను నౌకాబలము ఇపుడు వెనుకకు తగ్గుట, మిత్రవిమానములకు దూరముగ నుండు నుద్దేశముతో గావచ్చును. లేక నష్టముల భర్తీచేసుకొని తిరిగి వచ్చు నుద్దేశముతో గావచ్చును. అందుచే, మిత్రరాజ్యము లపుడే అంతగ సంతసించుటుచితము గాకపోయినను, తాత్కాలికముగ నైన ప్రమాదము తొలగినది.

కాని నౌకాయుద్ధములయందు గూడ విమానబలము ఎంత ప్రధాన మైనదో ఈ పోరాటమున బాగుగ వెల్లడియైనది. ఈయుద్ధమున ఉభయపక్షములును గూడ ప్రతిపక్షుల నౌకాబలమును శిథిలపరచుటకు విమానములనే విరివిగ నుపయోగించిరి గాని, యుద్ధనౌకల నెక్కువగ నుపయోగింపలేదు. దక్షిణ పసిఫిక్ రంగమున విమానబలమున అమెరికాదే పైచేయిగ నున్నది. అందుచే, ఆస్థితి మారనంతవరకును ఆ ప్రాంతమున అమెరికను ప్రాబల్యమును శిథిలపరచుట శత్రులకు సుసాధ్యము గాదు.

ఈజిప్టునందు గడచిన రెండు మూడు రోజులయందును మిత్రసేనలు, శత్రుపంక్తులలోని కింకను చాలదూరము చొచ్చుకొని పోగల్గినవి. అక్షసేనలు తిరుగుదాడుల గావించినను వాని నేమాత్రమును కదల్పగలుగ లేదు. ఇచట గూడ విమానములందు మిత్రమండలియే బలవత్తరముగనున్నది. ఈజిప్టునుండి అక్షసేనల నిపుడు వెడలగొట్టగల్గిన యెడల—హెర్బర్టు మారిసన్‌గారు నుడివినటులు—మిత్రరాజ్యములు తమబలముల నేరంగమునైన దింపి శత్రుల నన్నివైపులను ఎదుర్చుటకు సౌకర్యములు లభించును. గత పదిరోజులయందును మిత్రసేనల విజయము లిచట అంత ఆర్భాటముగ గనుపింపక పోవచ్చును. కాని, ఈవిజయములను, ప్రస్తుతము, ఆక్రమించిన విస్తీర్ణమునుబట్టి గాక, శత్రులకు గల్గించిన నష్టమునుబట్టి నిర్ణయించుకొనవలసియున్నది. ఈజిప్టునందలి మిత్రనౌకలును విమానదళములును, ఇటీవల, ఉత్తరాఫ్రికాతీరమునందలి శత్రుసేవులపై నిరంతరము దాడుల సాగించుచు, శత్రులసైన్యములకు అపారమగునష్టము గల్గించుచున్నవి. ఈ నష్టములవలన రోమెలు సేనానిబలము క్రమముగ క్షీణించకతప్పదు. ఆవిధముగ శత్రువు దుర్బలమైన పిమ్మట ఒక్కమారుగ నిర్మూలించగలమని మిత్రసేనానులనమ్మకము. ఇది యెంతవరకు సఫలమగునదియు రోమెలు సేనానికి, అక్షదేశములనుండి వచ్చు విమానబలముపైనను, నస్లయిలపైనను ఆధారపడి యుండును. తగినంత విమానబలమును అక్షరాజ్యములు పంపజాలనియెడల, మిత్రమండలివిజయము మరింత సుసాధ్యమగును.

స్టాలిన్‌గ్రాడు రంగమునందు రష్యనుల ప్రతిఘటన, నాజీనాయకుల కింకను విస్మయమును కలిగించుచునే యున్నది. నగరమునందు నాజీలాక్రమించుకొనిన ప్రాంతములను రష్యనులు తిరుగుదాడుల సాగించి మరల స్వాధీనపరచుకొనుచున్నారు. కొలది వారములలో జర్మను లీనగరమును పూర్తిగ స్వాధీనపరచుకొనజాలని యెడల, శీతకాలమున ఆ ప్రాంతములను వదలి చాల వెనుకకు మరలవలసి వచ్చును. దానివలన, ఇంతవరకును వారివత్సరము సాధించుకొనిన విజయములలో చాలభాగము నిష్ఫలమగును. దీనికితోడు మాస్కోరంగమున జర్మను పంక్తులపై రష్యను లిక పెద్దతిరుగుదాడిని సాగించుటకు సన్నాహములొనర్చుచుండి వనిగూడ జర్మనువార్తలు వెలువుచున్నవి. మిత్రరాజ్యములీ యవకాశమును పూర్తిగ వినియోగించుకొనునో, శీతకాలము ముగియుసరికి అక్షరాజ్యముల స్థితిని విషమ మొనర్చుట దుస్సాధ్యము గాదు.

స్టూవర్టుదీవివద్ద గొప్ప నౌకాయుద్ధము

2 జపాను విమానవాహక నావలకు పెద్ద యుద్ధనావలకు నష్టము

సాలమన్సు సమరములో క్రొత్తఘట్టము

వాషింగుటను, నవంబరు 1:—

అమెరికను నౌకాదళశాఖవారి ప్రకటనలో ఇట్లు కలదు:—

"సాలమన్ దీవులకూటమియొక్క దక్షిణభాగమున గల స్టూవర్టు దీవివద్ద అక్టోబరు 26 వ తేదిని గొప్ప నౌకాయుద్ధము విమానయుద్ధము జరిగినది. జపానువారి విమానవాహక నావలు రెండు దెబ్బతినెను. పెద్దజపానుయుద్ధనావలు (బాటిల్‌షిప్సు) రెండింటికి బాంబు దెబ్బలుతగిలినవి. 3 క్రూయిజర్లు వారివి పాడైనవి. 100 జపానువిమానములు కూలెను మరి 50 బాగా చెడిపోయెను. అమెరికను నష్టము ఒక విమానవాహకనావ ఒకడిస్ట్రాయరు మాత్రమే."

అమెరికను ప్రకటనలోని మరికొన్ని వివరములు:—

"రెండు జపాను విమానవాహక నావలును జ్యూకాకూ తరగతికి చెందినవి. ఒకదానికి 4 బాంబులు రెండవ దానికి 2 బాంబులు తగిలెను. ఒక పెద్ద యుద్ధనావకు రెండు బరువైనబాంబులు మోదుకొనెను. జపాను క్రూయిజరుటికుమా తరగతికి సంబంధించినది మధ్యరకపు బాంబులు ఐదు, సూటిగా దానిమీద వచ్చిపడెను."

గూడాల్‌కనారువద్ద అమెరికను విజృంభణము

సాలమను దీవులకూటమి మధ్యభాగములో గల గూడాల్‌కనార్ దీవిలో అమెరికనులు జపానువారిపై యుద్ధనావలతోను, విమానములతోను, నేవలతోను విజృంభించిరి.

జపాను ఏమిచేయును?

గూడాల్‌కనారులో జపాను విజయము సంపాదించుకొనజాలక పోయెను. స్టూవర్టు దీవివద్ద అపజయమునకు లోనైనది. ఇక జపానుయేమిచేయుననుటముఖ్యమైన ప్రశ్న.

సాలమనుదీవులకు అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి నావలపై సప్లయిలు సేనలు రావలసిన మార్గము సాలమను దీవులకూటమికి దక్షిణమున నున్న ఎస్పిరేటూ సాంటో, సూవాలమీదుగా నున్నది. ఆ దీవులనుపట్టుకొని సప్లయిమార్గమును అరికట్టుటకు జపాను ప్రయత్నించవచ్చును. తమ విమానవాహక నావలమీదుగా క్రొత్తగా విమానములు రానిచో, సాలమనుదీవులలో నున్న విమానములే అమెరికనులకు శరణ్యమగును.

సాంటాక్రుజ్ వద్ద అమెరికను విమానవాహకనావ మంపు

నిన్నటి ప్రకటనలో ముణిగినట్లు తెలుపబడిన అమెరికను విమానవాహకనావ సాంటాక్రుజ్ దీవివద్ద శత్రు విమానములటార్పెడోలకు బాంబులకు గురియై మణిగిపోయెనని ఒక అమెరికను ప్రకటన బయటపెట్టినది.

మరికొన్ని వివరములు

"29 వ తేది గూడాలుకనారులో మిటానికావు నదివద్ద రెండు ఫిరంగులు అమెరికనుల వశమైనవి. ఈ దీవిపై అమెరికను యుద్ధనావలు గుండ్లువర్షించెను. టస్సఫారుంగావద్ద రెండు డిస్ట్రాయర్లపై అమెరికను విమానములు బాంబులు పడవేసెను.

రస్సెల్ దీవివద్ద మా విమానములు దాడిసాగించినవి. రెకటూ సముద్రతీరమున శత్రువుకు సంబంధించిన పెట్రోలు నిలువ తగులబడినది." అని ఒక అమెరికను ప్రకటనలో కలదు.

అక్టోబరు 26 వ తేది సాలమను దీవుల దగ్గర 7 జపాను యుద్ధనావలపై దాడిజరిగినట్లు అమెరికను రేడియో తెలియజేసెను.

నైఋతి పసిఫికుయుద్ధం

శత్రు ఓడలపై వీమానదాడి

ఇసురావానైపు పురోగమనం

లండను, నవంబరు 1:—

సాలమనుదీవులలోని యుద్ధమునకు స్తోమతుగా నైఋతిపసిఫికులో బూయినుఫాయిజీ సమీప ప్రాంతములోను, న్యూబ్రిటను దీవిలోని రాబాలువద్దను జపాను నౌకాదళము విశేషముగా చేరియున్నది. ఆనౌకాదళములు విడికియున్న చేవునుండియే సాలమనుదీవులలోనున్న జపాను సేనలకు కావలసినసప్లయిలు చేరుచున్నవి. అందువల్ల అచటనున్న జపాను నౌకాదళముపై మిత్రమండలి విమానాలు రమారమి 40 టన్నుల బాంబులను వేసెను. 4 జపానునావలకు బాంబులుతగిలెను.

వానిలో ఒకటి పెద్ద క్రూయిజరుగా నున్నది. మరికొన్ని నావలకుకూడా కొంత నష్టము కలిగెను. మిత్రవిమానాలన్నియు భద్రంగా తిరిగి వచ్చెను. మొదటి విమానదాడిలో 18 టన్నులబాంబులు వేయబడెను. అప్పుడు ఒక పెద్ద క్రూయిజరుకు బాంబు దెబ్బతగిలి అది బ్రద్దలైనది. ఒక చిన్న క్రూయిజరుకు చాలా పెద్ద దెబ్బ తగిలెను. ఒకవర్తకనావకు కొద్దిగా దెబ్బ తగిలెను. ఇతరనావలకూడా దెబ్బలు తినెను. పెద్ద క్రూయిజరుమీద 500 పౌనుల తూకం గల బాంబు పడెను.

రాబాలువైపు విమానదాడి

రాబాలు రేవుమీద జరిగిన విమానదాడిలో 21 టన్నుల బాంబులు వేయబడెను. రెండు జపానునావలకు దెబ్బలు తగిలెను.

మిత్రవిమానాలు దీవిమీదను (టిమారు దీవిలోనిది) రాబాలుమీదను, లాయిమీదను, ఆలాయుడామీదను, జానామీదను దాడి పడలెను. రాబాలుమీద విమానదాడి జరిగినప్పుడు శత్రువిమానాలతో 40 నిమిషముల పోరాటం జరిగెను. 3 శత్రువిమానాలు పడగొట్టబడెను.

సాలామూవావద్ద కొన్ని భవనాలమీద మరఫిరంగులు కాల్చబడెను. లాయివద్ద విమానాశ్రయంమీద బాంబులు వేయబడెను.

న్యూగినీలో మిత్రసేనల పురోగమనం

న్యూగినీలోని ఓవెనుస్టాన్లీ ప్రాంతంలో మిత్రసేనలు ఇసురావానైపుకు ముందుకు పోవుచున్నవి.

క్వాంగుటంగువద్ద యుద్ధము

చియాంగుహోవైపు శత్రుదాడి

చుంకింగు, నవంబరు 1:—

దక్షిణచైనాకొనను క్వాంగుటంగులో సంరంభము జరిగినట్లు నేటిప్రకటనలో గలదు. చైనాసేనలు చంగుపానులోఉన్న శత్రుస్థావరములమీదకు పోవుచున్నవి. (చంగుపాను చైనారిపబ్లికు స్థాపకుడు సన్యాటుసేను జన్మస్థానము)

జపానుసప్లయినావల నష్టము

ఘాకియనుతీరమున చైనావారు నీటిగనులను వేసినందువల్ల రెండు జపాను సప్లయి ఓడలు బద్దలై మణిగిపోయెను.

చియాంగుహోవైదాడి

బొంబాయి, నవంబరు 1:—

జపాను విమానములు రెండురోజులు వరుసగా స్టూవెనురాష్ట్రంలోని చియాంగుహో మీదికిపోయి బాంబులనువేసి ఆర్థికి ప్రాణానికి నష్టంగలుగజేసినట్లు ఒకవార్త చుంకింగునుంచి వచ్చినది. శనివారమునాడు 12 శత్రువిమానములు పట్నంమీద రెండుసార్లు దాడిజరిపి ముప్పది చిచ్చుబాంబులను వేయుటంతో 20మంది చనిపోయిరి. 70 సౌధగృహములు నాశనమయ్యెను. ఆక్రందటిరోజు యెనిమిది శత్రువిమానములు చాంగుహోపశ్చిమప్రాంతములపై దాడి జరిపెను.

చైనాకు బ్రిటిష్ పార్లమెంటరీ రాయబారము తరచిచేరెను

కరాచీ, నవంబరు 1:—

చైనాకు వెళ్లుచున్న బ్రిటిషు పార్లమెంటరీ రాయబారవర్గము నేటిరాత్రి కెయిరో నుండి యిచ్చటికి వచ్చి మోటారులలో ప్రభుత్వభవనమునకు వెళ్లిరి. కరాచీలో నున్నంతకాలము రాయబారవర్గమువారు సింధుగవర్నరు అతిథులుగా నుందురు.

ఆస్ట్రేలియను సైనికశాఖా మంత్రియగు ఫోర్డుగారు ఇట్లుచెప్పిరి:-జాగ్రత్తగా నిర్ణయింపబడిన ప్లానుప్రకారం న్యూగినీలో మిత్రసేనలు యుద్ధము సాగించుచున్నవి. అనట ఆస్ట్రేలియనుసేనలు జపానువారిని అంతికంతకు వెనుకకు తరిమివేయుచు మంచుకు పోవలసినరీతిగానే సాగిపోవుచున్నవి.

ఈజిప్టు యుద్ధము:

ఎనిమిదవ సైన్యాల విజృంభణము

శత్రు స్థావరములపై ఆకస్మికదండయాత్ర

శత్రువిమానాలకు నష్టం

లండను, నవంబరు 1:—

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—

ఈజిప్టులో బ్రిటిషువారి 8వ సైన్యము తిరిగి దండయాత్ర విజృంభించెను. గతరాత్రి ఫిరంగులుమాత్రంకాల్చబడెను. నేడు కాల్బలసైన్యములు ముందుకుపోయి కొన్నిప్రదేశాలు ఆక్రమించెను. జర్మనుసైనికులు కొందరు యుద్ధఖైదీలుగా పట్టుకొనబడిరి.

ఇటలీ ప్రకటన

రోము, నవంబరు 1:—

ఈజిప్టు ఉత్తరరంగములో తీవ్రపోరాటము ప్రారంభమైనది. అచట సాయంత్ర మోటారుదళములు మనమీదకు దండెత్తివచ్చి పోరాడుచున్నవి అని ఇటలీప్రభుత్వం ప్రకటించెను.

జర్మనులపై ఆకస్మికదండయాత్ర

కెయిరో, నవంబరు 1:—

జర్మను సైనికులు నీళ్లతొట్టెలలో స్నానాలు చేయుచుండగా, భోజనశాలలలో నుండగా ఆకస్మికంగా జర్మనుసైనికులపై బ్రిటిషు సేనదండెత్తిపోయెను. మిత్రవిమానాలు క్రిందుగాదిగి జర్మను టాంకు దళములుండే మకాములమీద మరఫిరంగులను బారుచేసికాల్చెను. చాలా జర్మను మోటారు శకటములు నాశనం చేయబడెను. విమానఫిరంగుల స్థానములుకూడా నాశనము చేయబడెను. మెర్సాన్మట్రూవద్ద 8 డేషాలు కాల్చబడెను. ఆడేశాలలో ఒక దానిలో మందుగుండు కొలీకలను. మెర్సాన్మట్రూవద్ద శత్రువుల తాలూకు ఒక రైలుబండిమీద బాంబులు వేయబడెను. ఆరైలుబండి తగులబడెను. ఆరైలుబండి ఇంజను పూర్తిగా నాశనమైనది. 12 రైలుపెట్టెలమీద మిత్రవిమానాలు మరఫిరంగులు కాల్చెను.

సోలం-సిద్దీబరానీ రోడ్డుమీద పెట్రోలును తీసికొనిపోవుచున్న మోటారు లారీలపై బాంబులు వేయబడెను.

శనివారంనాడు 13 శత్రు విమానాలు నాశనం చేయబడెను. ఇంకను మరికొన్ని నాశనము చేయబడి యుండగలవు, అనేకము వెనకొట్టబడెను. మిత్రమండలి వారి పోరాట విమానాలు నష్టమయ్యెను.

మొత్తం మీద శనివారంనాడు మిత్రవిమానాలు 4 విమానదాడులను జరిపెను. క్రీటుదీవిమీదకూడా విమానదాడి జరుపబడెను.

జర్మనుసేనల తిరుగుదాడులు

అక్టోబరు 30 తేదిని జర్మనుసేనలు ఎదురుదాడులు పల్చెను. కాని వెనుకకు తరిమివేయబడెను. అప్పుడు జర్మనులకు చాలా నష్టము కలిగెను.

ఎల్ అడెంవద్ద శత్రువాణా విమానాల నష్టం

ఎల్ అడెంవద్ద శుక్రవారము సాయంకాలము అచట నున్న శత్రువిమానాశ్రయముమీద మిత్రవిమానాలు దాడి వెడలెను. అచట 10 శత్రువాణానావలు అప్పుడే వచ్చి దిగెను. వానిలో 4 నాశనం చేయబడెను. రెండు శత్రువాణా విమానాలు అప్పుడే దిగబోవుచుండగా పడగొట్టబడెను.

మిత్రవిమానాలు తిరిగి వచ్చుచుండగా, త్రోవలో జర్మనుసేనలతో నిండిన లారీ కన్పించెను. అందులో 50 మంది శత్రుసైనికులు కలరు. దానిపై మరఫిరంగులు కాల్చబడెను. ఆలారీ తగులబడెను. మోటారు లారీలు నిలచెడి రెండు మైదానములమీద బాంబులు వేయబడెను. 12 శత్రులారీలు ధ్వంసమైనవి. శత్రుపటాల మొకటి రస్తామీద పోవుచుండగా ఆ సైనికులమీద మిత్రవిమానం మరఫిరంగులను కాల్చెను.

బ్రిటనుకు అనుమానం పోవాలి

ముస్లిములీగు భయపడ నవసరంలేదు

రాజగోపాలాచారి ఉపన్యాసం

మదరాసు, నవంబరు 2:—

సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంకాలం మైలాపూరు సోషలిస్టు సభయందు ప్రసంగించుచు యీదేశంలో ఒండొరులయందు విశ్వాసం గలప్రభుత్వం ప్రజలు ఉండినచో జపాను దాడిచేసినా మన శక్తిమేరి యుండును. ప్రజాశక్తి బయల్పడి యుండును. అట్లుకాక శత్రుదాడి సూచన లొకవైపున, ప్రజలకు ప్రభుత్వమునకు మనఃస్పర్థలొకవంక దేశాన్ని పీడిస్తున్నవనిరి.

అవిశ్వాసం

బ్రిటనుకు మనయందు విశ్వాసం లేకపోబట్టే మనమాటలను లక్ష్యపెట్టనున్నది. అదృష్టవశాత్తు రష్యాను నమ్ముకొంది. లేకుంటే యూరోపులో యుద్ధం ఎన్నడో ముగిసియుండును. రష్యా తమను తిరిగి ఉద్ధరించునని పడిపోయిన యూరోపు రాజ్యాలాశించుచున్నవి. రష్యాను నమ్మినట్లే ఇండియాను భారతీయులను గూడ బ్రిటను నమ్మాలి.

కాంగ్రెసు ఉద్దేశం

కాంగ్రెసులో నేను చిరకాలం పనిచేసియున్నందున కాంగ్రెసు మనసెటు తిరిగియుందో నేను చెప్పగలను. కాంగ్రెసు తరపునసే నేను పనిచేయుచున్నానని ప్రజలు నన్ను నమ్మరచ్చును. కాంగ్రెసు జాతీయప్రభుత్వము స్థాపించి, అక్షరాజ్యాలను ఎదుర్కొనుటకే ఉద్దేశించినది. జాతీయ ప్రభుత్వ లేనిది దేశరక్షణకు వీలులేదు. కనుక జెయిలుకుపోయి జాతీయ ప్రభుత్వమును సంపాదించి అక్షరాజ్యాలతోపోరాడుటకే కాంగ్రెసు ఉద్దేశించెను. కాంగ్రెసు గాంధిగారి సారథ్యమున నడచుచున్నను గాంధిగారి వలె యుద్ధ ప్రతికూల ధోరణితో గాక సామ్రాజ్యాధికార ప్రతికూల ధోరణితోపని చేయుచున్నది. యుద్ధంలో గెలవాలనే కోరుతూ భారతీయులు లేయితరజాతికి బానిసలుగా నుండరాదని కోరుచున్నది. ఇండియా యుద్ధంలోచేరి తమకు తోడ్పడాలని కోరుచున్న బ్రిటిషు ప్రభుత్వం జాతీయప్రభుత్వం స్థాపించుటకు ఇండియాను నమ్మజాలనన్నది. ఆ అనుమానం అనవసరం. ప్రమాదకరం.

నెహ్రూగారున్నంతకాలం ఇండియాను మిత్రమండలి తరపున తప్ప యింకోపక్షం యుద్ధంచేయ నివ్వను. బ్రిటిషు ప్రభుత్వం వారు ఇండియా ప్రభుత్వం మాటే వింటారు కాని ప్రజలమాట వినరు. బ్రిటిషుప్రభుత్వం చెవులువిప్పి నిజం తెలుపుటకే నేను ప్రాకులాడుచున్నాను.

ముస్లింలీగు అంగీకారం

ముస్లిములీగు అంగీకరించంది జాతీయ ప్రభుత్వం స్థాపించుట కష్టం. వారు తాము అధికంగానున్న ఈకాస్యం వాయవ్యభాగాలందు స్వపరిపాలనము, అవసరమయితే విడబడే అధికారం కోరుచున్నారు. అదే పాకిస్తాను వాంఛ. ఆప్రాంతాలు మనకు ముఖ్యమయినవే. కాని వారిని బలవంతంగా మనతో కలిపియుంచగలమా? వారి కాస్వాతంత్ర్యం యిచ్చుట అవసరమని యిపుడంగీకరించి, దేశరక్షణకై ముస్లింలీగు సహాయంకూడ మనం బడయవలెను. ఏ ప్రాంతంవారు ఆ ప్రాంతాలలో తమ భావిస్థితినిగూర్చి నిర్ణయించుకొనేఅధికారం యిచ్చు మూలసూత్రమునకు కాంగ్రెసు యిప్పటికే అంగీకరించెను. కావున ముస్లిములీగుపక్షమనపై గల అనుమానం తొలగించుటకు వారి విభాగసూత్రము నంగీకరించి, బ్రిటిషువారి వద్ద అధికారాలు సంపాదించుటకు వారి సహాయం బడయవలెను. ముస్లిములీగుకు కేంద్రప్రభుత్వమున ఎన్నిస్థానాలు కావాలో అన్ని యిచ్చుటకు నేనంగీకరించితిని. ఇంకనూ వారు సమయం దయ్యాపంతో మెలగరాదు.



భట్టిప్రోలు

భట్టిప్రోలు మరియు పరిసర గ్రామాలలో మా ఆంధ్రపత్రిక, సచిత్రవార, భారతీయ పత్రికలను వారి స్వంతవ్యాళిపై విక్రయించుటకు ది 1-11-42 నుండి శ్రీ టి. ఎల్. కాంతారావు నుస్తగారిస్థానే శ్రీ పమిడి ముక్కల శివరామయ్యగారిని మా న్యాయస్థంతరుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అంట్లు విక్రయములు

చీనా ఆరంజి (సాత్తుకుడి) బడ్డింగు (మొగ్గలు)

సుప్రసిద్ధమైనది. ఎక్కువ ఫలితమిచ్చు ఆరోగ్యమైన చీనా ఆరంజి కెట్టుమండి శ్రేష్ఠమైన మొగ్గలు తీసి శాస్త్రోక్తముగా తయారుచేసి విక్రయమునకు సిద్ధముగా యున్నవి.

1. బోడూసు చీనా ఆరంజ్ (సాత్తుకుడి బత్తాయి) బడ్డింగు లేక మొగ్గంట్లు 1-కి రూ. 0-10-0

2. మంచి విత్తులనేసి పెంచిన చీనా ఆరంజ్ (సాత్తుకుడి) కమలాఆరంజ్, నుక్కోత్రి మాడీఫలం మొలకలు 1-కి రూ. 0-6-6

3. పుల్లనునిమ్మ, కిచ్చిలీ నారంజ్, గజనిమ్మ, (నారనబ్బ) మొలకలు 1-కి రూ. 0-4-0

పైకమునపరచిన ధరలకు కోకూరుస్టేషనందే చేర్చి యివ్వబడును. వలయువారు ఆర్డరుతో సహా 25% అడ్వాన్సుపంపిన, తతిమ్మ పైకమునకు వి.పి.పి. ద్వారా పంపగలము. నాటుటకిదే మంచి లిఖణము.

విలాసము:—ఆర్. చంగల్ రాజు, పుర్లగట్టుపోడు, కోకూరుపోస్టు, కడపజిల్లా.

ఉచితము

బ్రిటిష్ న్యూగోల్డు ఆభరణాల యేజన్సీని తీసుకొంటే మీరు నెలకు రు 500 ల వరకు సంపాదించవచ్చు. డిజైను, అందం, రంగు, కాంతి వగైరాలలో అవి నిజమైన బంగారు వాటికి తీసిపోవు. ఒకజత చెవిపోగులు, రెండు ఉంగరాలు, రెండు జతల గాజులు, 4 తులాల బ్రిటిషు న్యూగోల్డు కలిగిన శాంపిలు సెట్టు పంపుతాము. యేజన్సీ వరుసు క్యాటలాగు ఉచితము. L (2-65)

GOOD LUCK CO. (A. M. P.)
30, Nisbet Road, Lahore.

మహా సూర్యావర్తి

సైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. ౧.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి ఔషధములను, గ్రంథములను, అనుభూత ఔషధములను, లోకప్రసిద్ధములు. కావలసినవారు వాటికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారి పాకెట్టుల అందరివద్ద కూడ లభింపగలవు.

స్థాపితం: 1920
శ్రీ కృష్ణా ఔషధశాల
కడప, మేడపల్లి, బొల్లిపల్లి

మొదలగు దీర్ఘవ్యాధులకు గ్యారంటీచికిత్స. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోబాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

మదనకామేశ్వర లేహ్యం

నీరసము, నిద్రాక, నిస్సత్తువ, కళ్లనట్టము, అతిమూత్రము వారించి మిక్కిలి వీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 జిబ్బీలు చాలును. 20 తులముల డబ్బీ రు. 1/4

వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (కృష్ణాజిల్లా.

SEX — FREE BOOK

"Standard Health" gives you sensational information on sex and other topics of vital interest to you.

GREENFIELDS UNITED MADRAS

నంద్యాలలో ఇంప్లీడోదాలు

చిత్తూరులో కొరడాదెబ్బలశిక్ష అమలు

పొన్నూరుస్టేషను కేసువిచారణ

(మా విలేఖరుల వద్దనుండి)

నంద్యాల, అక్టోబరు 30:—

నంద్యాల పట్టణకాంగ్రెసు సంఘాధ్యక్షులను రా॥ కైపు సుబ్రహ్మణ్యశర్మగారి గృహమును యీ పురపాలక సంఘ మాజీ అధ్యక్షులను శ్రీయుత కాదరబాద నరసింగరావు, పోలాయి కుప్పురావుగార్ల గృహములను జిల్లాకాంగ్రెసు సంఘసభ్యులను శ్రీయుత యాతం సుబ్బారెడ్డిగారి గృహమును, నిన్నటివుదయమున యిసుటటవున్ పోలీసు సబ్ యిన్సుపెక్టరు అను శ్రీ రామకోటిరెడ్డి గారును, కర్నూలు పోలీసు సబ్ యిన్సుపెక్టరు యను శ్రీ భాసాపతినాయుడు గారును, నంద్యాల పోలీసు ఇన్సుపెక్టరు అను శ్రీ డి. రామస్వామి నాయుడుగారును కిజన్వు పోలీసువికముతో వచ్చి సోదా గావించిరి. డాక్టరు సుబ్రహ్మణ్య శర్మగారి యింటినుండి స్థానిక కాంగ్రెసుసంఘమునకు సంబంధించినకొన్ని పాతకాగితములను, ఆయన వ్యయ పట్టికలను పోలీసువారు తీసుకొని వెళ్లిరి. యితరుల గృహములందు ఆక్షేపణకరమగా పరిగణింపదగినవేమియును దొరకలేదు. సోదాసమయమున డాక్టరు శర్మగారు యింటియొద్ద లేరు.

కర్నూలు జిల్లాబోర్డు సభ్యులను, ఫిలింనటులను అగు శ్రీయుత రాజంరెడ్డి రామిరెడ్డిగారి గృహమును, నంద్యాల తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత రాచంశెట్టి శివప్పగారి గృహమును బండి ఆత్మకూరు గ్రామమున నిన్నటినోజు బండి ఆత్మకూరు స్టేషను పోలీసు సబ్ యిన్సుపెక్టరు గారు సోదాజేసిరి. ఆక్షేపణకరమగునదేమియు దొరకలేదని తెలియుచున్నది.

సంతజూటూరు గ్రామమున బోర్డు ఎలిమెంటరిస్కూలు టీచరగు శ్రీ దూదేకుల హుసేన్ అనువారి గృహమును సోదా చేయబడెను. ఆక్షేపణకరమైన దేమియును లభించలేదు.

రుద్రవరం గ్రామ కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత రామడుగు శేషగిరి శాస్త్రిగారి గృహమును రుద్రవరం గ్రామమున ఇరువురు పోలీసు సబ్ యిన్సుపెక్టర్లు, 25 మంది రిజర్వు పోలీసుబళముతో నిన్నటి సాయంత్రమున ముట్టడించి సోదాజేసిరి. ఆక్షేపణీయమగు కరపత్రము లేమియు దొరకలేదు.

పైసోదా లన్నియును, కర్నూలునందు జిల్లా కాంగ్రెసు సంఘ సంయుక్త కార్యదర్శియగు శ్రీయుత ఆర్. కె. రామలింగారెడ్డిగారి అరెస్టు ఫలితముగా జరుపబడినవని తెలియనగుచున్నది.

కొరడాదెబ్బలశిక్ష చిత్తూరులో జరుపుట

చిత్తూరు, అక్టోబరు 31:—

సుమారు రెండు మాసములక్రింద నగరిలో అరెస్టుకాబడిన 9 గురిలో జామీనుమీద విడువబడిన జయరామనాయుడు, కణ్ణన్ అను నిరువురిని మిగతా మందితోకూడా శిక్ష విధింపబడి యుండినది. అందులో జయరాములు, అను నతనికి 100 రూపాయల అపరాధము, 15 కొరడాదెబ్బలు కణ్ణన్ అను బాలునికి 6 కొరడా దెబ్బలున్ను విధింపబడెను. వీరిరువురికిన్ని యీ దినం కొరడా దెబ్బల శిక్ష చిత్తూరు సబ్ జైలువద్ద జరపబడెను.

నిదుబ్రోలు

అక్టోబరు 31:—చెరుకుపల్లి సబు రిజిస్ట్రారు ఆఫీసు తనఖాపెట్టిన నేరముక్రింద అరెస్టుచేయబడి తెనాలి సబుజైలులో నుంచబడిన శ్రీ నల్లి వెంకటరామయ్య (నడింపల్లి) గారిని జైలునుండి విడుదలచేసిరి. గుంటూరుజిల్లాజడ్జిగారిచే విడుదలచేయబడిన శ్రీ పొన్నపల్లి లక్ష్మీనారాయణగారు ఆలీపురం జైలునుంచి విడుదలయి వారి స్వగ్రామమైన పొన్నపల్లికి వచ్చిరి.

శ్రీ కె. వెంకటప్పయ్య, ఎం. రామేశ్వరరావుగార్లు (మన్నవ) సు 15 రోజులకుంచి సబుజైలులో రిమాండునుంచిరి. వారిమీద వారెంటు పెట్టవలసిన శ్రీ సబు-మేజస్ట్రీటుగారిచే విడుదలచేయబడిరి.

అర్డినెన్సు డిఫెన్సు రూల్సు కేసులకు స్పెషల్ కోర్టు

బందరు, అక్టోబరు 31:—

ఆర్డినెన్సులు, డిఫెన్సు రూల్సు క్రింద శిక్షింపబడిన కేసుల అప్పీళ్లు వినుటకు నుంటూరు, కృష్ణాజిల్లాలకు కృష్ణాజిల్లాకోర్టు స్పెషల్ కోర్టుగా ఏర్పాటుచేసి.

పొన్నూరు స్టేషను కేసు అప్పీలు

21—8—42 న తేదీన గుంటూరుజిల్లా పొన్నూరు పోస్టాఫీసు, దక్షిణ క్యాబిను లను తనఖాపెట్టినదనియు, తంతిగ్రాము, టెలిఫోను, వగైరా తీగెలను తెంచినదనియు, లాంతరులను పగులగొట్టినదనియు, 3 ఫిర్యాదుల మీద 35 (4) గురు క్రింద నేరము చేసినది ఒంగోలు స్పెషల్ మేజస్ట్రీటుగారు ముద్దాయిలను అరెస్టుచేసిరి.

31½ సం॥ముల కఠినశిక్షవిధించినయుండిరి. ఆకేసులోని ముద్దాయిలు (7) ఎ. వెంకయ్య, (8) పి. వెంకటేశ్వర్లు, (9) కె. సుబ్బయ్య, (10) షేకుమస్తాన్, (11) జె. సత్యనారాయణ, (12) డి. రామచంద్రరావు గార్లు కృష్ణాజిల్లా స్పెషల్ కోర్టులో అప్పీలుచేయగా, స్పెషల్ కోర్టు జడ్జిగారైన శ్రీయం. రామచంద్రగారు ప్రాసిక్యూషన్, ముద్దాయిల తరఫున వాదములను అక్టోబరు 29 వ తేదీన విని, తీర్పుకు సోమవారమునకు వాయిదావేసిరి. ముద్దాయిలతరఫున శ్రీ పిన్నమనేని లింగయ్యచౌదరిగారును కేసుతరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె. వి. రమణయ్య నాయుడుగారును వాదించిరి.

ఈకేసులోని మొదటి 5 ముద్దాయిలు నేరము చేయలేదనీ, ఆనవ ముద్దాయిపై కేసు రుజువు కాలేదని ఒంగోలు స్పెషల్ మేజస్ట్రేటుగారివల్ల వదలివేయబడిరి.

అప్పీలులో శిక్ష ఖాయం

కర్నూలు, నవంబరు 1:—

కర్నూలుజిల్లా విద్యార్థిసంఘముయొక్క ఆర్గనైజరును, కమ్యూనిస్టుపార్టీ సభ్యుడును నగు శ్రీ జి. వెంకటరెడ్డిగారు గత సెప్టెంబరునెల 2వ తేదినాడు వెలుగోడు గ్రామములో "జాతీయనాయకులను వదలాలి" అను తెలుపు కరపత్రములను పంచినాడని కర్నూలు సబ్ డివిజనల్ ఫస్టుక్లాసుమేజస్ట్రీటుచే సదరు కరపత్రములు నిషేధకరపత్రము లని డిఫెన్సు రూలుక్రింద 38 (5) సెక్షన్ క్రింద ఒక సంవత్సరము కఠినశిక్ష విధింపబడిరి. అపీలు చేసుకోగా జిల్లా సెషన్సుజడ్జి ఆర్. శివరామకృష్ణ ఐ. సి. యస్. గారు నిన్నటి దినం తీర్పు చెప్పిరి.

జిల్లాజడ్జిగారు సదరు కరపత్రము బ్రిటిషు ఇండియాలో యేర్పరచబడిన ప్రభుత్వముపై ద్వేషము యీర్ష్య కలుగుదుద్దేశ్యముతో వ్రాయబడినదనియు ముద్దాయి పైవిధింపబడిన శిక్ష సరియైనదని భావించి అపీలును కొట్టివేయుచు శిక్షను ఖాయపరచిరి.

చిత్తూరుటవునులో అరెస్టు

చిత్తూరు టవునులో కాంగ్రెసు ప్రచారకుడైన శ్రీనూరిబాబు అను యువకుడు నిన్నటినోజు అరెస్టు కాబడి రిమాండులో నుంచబడియున్నాడు.

దేశరక్షణ నిబంధనలక్రింద కేసు

మదరాసు, అక్టోబరు 31:—

33 యేండ్ల వయస్సుగల సి. ఇ. యఫ్. ఫర్నాండెజ్ అనువరడు బ్రిటిషు మిలిటరీ ఆసుపత్రిమండి 12-10-42వ తేదీని మదరాసు విద్యుచ్ఛక్తి కంపెనీలో టెలిఫోనుద్వారా మాట్లాడుతూ తాను యం. ఇ. యస్. సి. కంపెనీ ఇంజనీరు అని చెప్పుకొని విద్యుచ్ఛక్తి ప్రసారము ఆటంకపరుపయత్నించెనను నేరమునకై అరెస్టుచేయబడి యీదినం మూడో రాజధాని మేజస్ట్రేటుచే రిమాండులో నుంచబడెను. కేసు విచారణ నవంబరు 13 తేదికి వాయిదా వేయబడెను.

శ్రీ కొమ్మారెడ్డి గోపాలకృష్ణమూర్తి విడుదల

బందరు, నవంబరు 1:—

ది 17-8-42 తేదీన చల్లపల్లిలోడిఫెన్సు రూలు 38 (5) క్రింద అరెస్టుచేయబడి శిక్ష తేబడినట్టియు శ్రీ కొమ్మారెడ్డి గోపాలకృష్ణమూర్తిగారు పరరులు లేనికేసుమాసణయిన్నుటచే నిన్నటిదినము పోలీసువారు వారిపై కేసును ఎత్తివేసిరి.

దివితాలూకా శ్రీకాకుళంకేసులో ముద్దాయిల విడుదల

బందరు, నవంబరు 1:—

ది 2-10-42వ తేదీరాత్రి దివితాలూకా శ్రీకాకుళంగ్రామములోని డి. పి. డబ్లియు. బంగళా తగులబెట్టిరని యితేవల పోలీసువారిచే అరెస్టుచేయబడి 15 దినములు అవనిగడ్డ సబుజైలులోనుంచబడిన శ్రీయుతులు విష్ణుభొట్ల వెంకటేశ్వర్లు, ఈ వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, ఎరమాకి లక్ష్మీనరసింహం నుత్తికొండ రాధాకృష్ణయ్యగార్లపై కేసు లేదనివారిపై వారంటుటు దాఖలుచేయకుండనే విడుదల చేసిరి.

వ. గో. జి. జోర్డు స్పెషలు ఆఫీసరు

ఏలూరు, అక్టోబరు 31:—

పశ్చిమ గోదావరిజిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడిన శ్రీ గ్రంథి వెంకటరెడ్డి ఎమ్. ఎల్. ఏ. గారు నేడు జిల్లాకలెక్టరు రా॥ బహా॥ టి. ఎస్. రాజమయ్యగారి వద్దనుండి చార్జి స్వీకరించుకొనిరి.

ఏలూరులో డిఫెన్సుచట్టముక్రింద శిక్షలు

ఏలూరు, అక్టోబరు 31:—

చింతలపూడివాస్తవ్యులైన శ్రీ గద్దె వేంకటేశ్వరరావుగారికి 3 మాసముల కఠినశిక్షయు, శ్రీ దేవిశెట్టి జగన్నాథరావుగారికి 6 మాసముల కఠినశిక్షయూ డిఫెన్సు చట్టము క్రింద విధించియు, ఏలూరు సబుకలెక్టరు మేజస్ట్రీటు శ్రీ రావూరిబాబు బి. పాపరాజుపంతులుగారు నేడు తీర్పునిచ్చిరి.

పోలవరం వాస్తవ్యులైన శ్రీ పేడిశెట్టి సుబ్బరాజుగారిని నిన్న కరపత్రములు పంచినని అరెస్టుచేసిరి.

మద్రాసు హైకోర్టు:

ములకల్లంక తగాదా

ప్రీవీకౌన్సిలుకు అప్పీలుచేయుటకు పిఠాపురం మహారాజావారికి అనుమతి

(ప్రధాన న్యాయమూర్తి న్యా॥ లక్ష్మణరావు)

చెన్నపురి, అక్టోబరు 29:—

గోదావరినదిలో ఉన్న 15 లంకలు పిఠాపురం మహారాజావారికి చెందవని ములకల్లంక తగాదాలో లోగడ ఈ కోర్టువారిచ్చిన తీర్పుపై ప్రీవీకౌన్సిలుకు అప్పీలు దాఖలు చేయుటకు న్యాయమూర్తులు నేడు అనుమతిచ్చిరి.

అప్పీలు వివరాలు

నదులు నావల రాకపోకల సౌకర్యములు కలిగియున్నపుడును, ఆటుపోటులు ఉన్నపుడును అందలి లంకలు ప్రభుత్వమునకే చెందునని ఇంగ్లీషు కామన్ లా లెలుపుచున్నందున, సదరు తగాదా లంకలప్రాంతమున నదిలో నావల రాకపోకల సౌకర్యము లున్ననూ ఆటుపోటులే వని ప్రభుత్వము అంగీకరించుట చేతనూ, 1803 లో మహారాజావారికివ్వబడిన సనదు ప్రకారం తగాదాలంకలు గూడా చెందియుండుట చేతనూ 18 లంకలతమకు చెందినవని మహారాజావారు రాజమండ్రిసబార్డినేటులో దావా లేవ్వరి. రెండు లంకల సందర్భమున మాత్రము డిక్రీనివ్వగా వారు హైకోర్టుకు అప్పీలు చేసుకొనిరి. దానిపై ప్రధానన్యాయమూర్తి, న్యా॥ బర్నెగారలు మూడు లంకలు మాత్రమే మహారాజావారికి చెందియున్నవనిరి. దానిపై మిగిలిన 15 లంకలకొరకు శ్రీ వీరాస్వామికు అప్పీలు చేయుటకు అనుమతి కోరగా న్యాయమూర్తులిందు ముఖ్యమైన లా నిర్ణయము గావలసియున్నదని అనుమతిచ్చిరి.

శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్య, శ్రీ చింతిసుంట రాఘవరావు, శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారలు మహారాజావారి తరఫునూ గవర్నమెంటుప్లీడరు కుట్టి కృష్ణమీనన్ క్రాస్ తరఫునను వాదించిరి.

ఆయుర్వేద ప్రచారసభ

మదరాసు, అక్టోబరు 31:—

డా॥ లక్ష్మీపతిగారి రిట్లు వ్రాస్తున్నారు:—

శ్రీ భగవాన్ ధన్వంతరి వార్షికోత్సవ దినమగు నవంబరు 6 తేదీని వైద్యులు ఎల్లచోట్ల ఈ వార్షికోత్సవమును యథారీతినే పూజలు సభలతో జరుపవలెనని కోరుచున్నాను.

పసిఫికు మహాసభ

(1-వ పేజీ తరువాయి)

క్షించబడినారు. ఎన్నిక అనధికారంగానూ, నిరంకుశంగానూ జరిగింది. ఇన్‌స్టిట్యూటు తరఫున ఎన్నుకోబడినట్లు పైకిప్రకటిస్తూ, శ్రీ రామస్వామి మొదలియారుగారు ఇన్‌స్టిట్యూటు సభ్యులు కానివారినే నియమించారు. ఈ ప్రతినిధులలో కెల్లా సర్ రామస్వామి మొదలియారు, సర్ మహమ్మద్ జఫరుల్లాఖాన్, బేగంషా నవాజు వీరుముగ్గురే ఇన్‌స్టిట్యూటుసభ్యులు. ఇన్‌స్టిట్యూటు సభ్యులలో నుంచే కాక, ఇతరులనుంచి కూడా ప్రతినిధులను ఎన్నుకొనేపక్షంలో ఇంతకంటె ఎన్నో రెట్లు ఉత్తమమైన జట్టును ఏర్పాటుచేసి వుండవచ్చు.

అమెరికాలో ప్రచారం

భారత ప్రతినిధులు యావన్మందీ కెనడాలోనూ, యునైటెడు స్టేట్సులోనూ భారత సమస్యలనుగురించీ, భారత యుద్ధప్రయత్నాలనుగురించీ ఉపన్యాసాలు చేయవలసివస్తుందని సూచింపబడినది. భారత సమస్యలను గూర్చి వీరెంతచక్కగా ప్రబోధం చేస్తారో వూహించవచ్చు. కేవలం అధికారపైభరిని మాత్రమే ఆ దేశాల ప్రజలకు ప్రదర్శించేటట్లుగా ప్రతినిధులను బొగరూకతతో ఎన్నుకొన్నారనటం స్పష్టమే. ఈ విధంగా భారతదేశానికీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూటుకు కూడా గొప్ప అపకారం జరిగింది.

పసిఫిక్ ఇన్‌స్టిట్యూటున్నూ, దానికి సంబంధించిన రకిక్కిన సంస్థలున్నూ పసిఫిక్ నింగానికి సంబంధించిన సమస్యలను పరిశీలించుటకు గాను ఏర్పడిన పలుకుబడి గల, అనధికారసంస్థలు. కాబట్టి, ఇండియానుంచి ఎన్నుకోబడిన ప్రతినిధి సంఘంలో విశేష సంఖ్యాకులు అధికారేతరులు వుండివుండవలసింది. నాయకుడు కూడా అధికారేతరుడుగానే వుండవలసినది. ఈ రెండూ ప్రస్తుతం జరిగిన ఎన్నికలో నిర్లక్ష్యం చేయబడినవి. ఇది భారతదేశానికీ, ఇన్‌స్టిట్యూటుకూ గొప్ప అన్యాయము. ఇందుకు తీవ్రమైన అసమ్మతి ప్రకటించవలసింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూటు యొక్క తరఫున కౌన్సిలు సమావేశంలో ఈ క్షమయం చర్చించటం అవసరం."

'ఆస్ప్రో'
'సీల్‌టైట్' ప్యాక్‌ను
ఇండియాలోని కోట్లకొలది ప్రజలు ప్రశంసించుచున్నారు

అధునికకాలపు బ్రహ్మాండమయిన వైద్య పరిశోధన ప్రతి కుటుంబమునకును ఎట్లు ఉపయోగపడును.

"ఆస్ప్రో" నిరపాయకరమయినట్టియు, శీఘ్రముగా గుణమునిచ్చునట్టియు; ఔషధమని ఇండియా అంతటను ప్రశంసింపబడినది. ఇది హృదయమునకుగాని కడుపునకుగాని హానిచేయదు. "ఆస్ప్రో" ఆరోగ్యకరమయిన "సీల్‌టైట్" ప్యాక్‌లో విడివిడి అరలలో ప్యాక్‌చేయబడినది. "ఆస్ప్రో" యొక్క "సీల్‌టైట్" ప్యాక్ దానికి చెమ్మ, తడి తగలకుండచేయును; అందువలన మీరు ప్యాకెటు చించువరకు అందులోని ఔషధగుణము పూర్తిగా అట్లే నిలిచియుండును. విడిగావున్న బిళ్ళలలో ఔషధగుణములోయి మీ దేహతత్వమునకు అపాయము కలిగించవచ్చును. "సీల్‌టైట్" ప్యాక్‌లో ప్యాక్ చేయబడిన "ఆస్ప్రో" బిళ్ళలు మీకు తాజాగా శుద్ధముగాచేరును; అవి తయారగు నప్పుడు యెక్కడనుకూడ చేతితో తాకబడవు. వ్యాధి నివారణలో ఉత్తమమయినట్టియు, జ్వరమును తగ్గించునట్టియు, నొప్పిని నిలుపగలశక్తి సదా కలిగినట్టియు 3 బిళ్ళలు మీకు 1 అణాకు లభించును.

ఆస్ప్రో మలేరియా జ్వరమును రూపుమాపును; పోట్లను నొప్పులను శీఘ్రముగా నిలిపివేయును.

2 బిళ్ళలు మలేరియాను పోగొట్టును.
2 బిళ్ళలు తలనొప్పులను 5 నిమిషములలో నివారించును.
2 బిళ్ళలు జ్వరమును 10 నిమిషములలో తగ్గించును.
2 బిళ్ళలు పండ్లపోటును పార్శ్వపునొప్పిని తక్షణము ఆపును.
2 బిళ్ళలు నరములనొప్పిని అప్పుడే పోగొట్టును.
2 బిళ్ళలు మీకు హాయిఅయిన నిద్రనొసగును
2 బిళ్ళలు స్త్రీల బురుగులలను నివారించును.
2 బిళ్ళలను పుక్కిలించిన, గొంతునొప్పులను మాయముచేయును.
2-3 బిళ్ళలు పడిసెమునుగాని, ఇన్ఫ్లుయెంజానుగాని హతమార్చును.
2-4 బిళ్ళలు కీళ్లనొప్పులను, నరములమంటలను, కీళ్ళమంటలను పోగొట్టును.
అన్నిచోట్లను అమ్ముబడును.

మోతాదులు: 1 బిళ్ళ 6 యేండ్లు పైబడ్డవిలకు. ½ బిళ్ళ 3 మొదలు 6 ఏండ్లలోపు పిల్లలకు. వసిబిడ్డకూడ "ఆస్ప్రో"ను నిర్భయముగా సేవించవచ్చును.

వెల—3 బిళ్ళలు అ 1. 30 బిళ్ళలు అ 10.

గొంతునొప్పులకు "ఆస్ప్రో"ను గండూషముగా తీసుకొనుడు.

డిస్ట్రిబ్యూటర్సు:—జె యల్ మారిసన్, సన్ అండ్ జాన్స్ (ఇండియా) లిమిటెడ్.
పో. బా. 258, బొంబాయి—ఫోను 30958 (బ్రాంచి ఆఫీసులున్ను) B110-TG.

'ఆస్ప్రో' గుండెకుగాని కడుపుకుగాని హానిచేయదు

దీపములు-ఆర్పించడము అపాయములకు కారణము..



ఎవరెడ్డి టార్చిలో మీమువలను కాపాడుకొనుడు.



బ్లాకౌటు రాత్రులలో ప్రమాదము కల్గును. తెరచు ప్రమాదములు, మరణములకూడ సంభవించుచుండును. ప్రమాదములకు గురికాకుడు. ఎవ్వరెడ్డి బ్యాటరీలు ఎవ్వరెడ్డి బల్బు అమర్చబడిన ఒక ఎవ్వరెడ్డి ఫ్లాష్ లైటును దగ్గిరనుంచుకొనుడు. టీకటిలో అదే మీకు మంచి రక్షణ.

విమానదాడి రాత్రులందు మీ ఎవ్వరెడ్డి మీ కొక వరమువలాగున పనిచేయును. అది మీ దాపున్న రక్షణగృహమునకు వెంటనే పోవుటకు తోడ్పడును. "విమానదాడి రాత్రియందు మీ ఫ్లాష్ లైటును మరువచేయుకు."

అవసరమునకు సిద్ధముగా నుండుడు. ఎప్పుడు అవసరముగా ఒక ఎవ్వరెడ్డి బ్యాటరీలిట్టును దగ్గిర నుంచుకొనుడు.

Buy DEFENCE SAVINGS CERTIFICATES
MAKE INDIA STRONG

EVEREADY
FLASHLIGHTS, BATTERIES & BULBS
అవిదీర్ఘకాలము పనినిచ్చును

స్త్రీలకు సుఖజీవనాన్ని చేకూర్చును

అబలా-బంధబ్ జోగ

గర్భశయము క్రమంగా నుండనిచో స్త్రీల ఆరోగ్యం, ఆనందం, సౌందర్యం, గర్భధారణ తయ మొందును.

అబలా-బంధబ్ జోగ ల్యుకోరియా, కుట్టునొప్పి, అతిస్రావము, దడ, తల నొప్పి, వంధ్యత్వము మొదలగు గర్భశయ, బహిష్టు బబ్బులకు ప్రశస్తమైన ఆయుర్వేదౌషధము. అ దాన్ని, ధాతుపుష్టిని త్వరలో చేకూరుస్తుంది.

అబలా-బంధబ్ జోగ స్త్రీల వ్యాధులకు ప్రశస్తమైంది

అధ్యక్ష - డాక్టర్ తోలేన చంద్రహాస్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. జి. ఎస్. (లండన్) ఎం. డి. ఎస్. (అమెరికా), లాగద చదువుకొని కాలేజీలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

లోకువారికి ఔషధ నిర్ణయము, క్యాటలాగు ఉచితము.

సాధనౌషధాలయ-ఢాకా-

ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు:-ఇండియాలో అంతటను, విదేశములలోను కలవు.
17-ఏ, బ్రాడ్వే, మద్రాసు: లస్కార్ మహల్, మైసూరు.

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, భిషగ్వర, పీటూరి వాసుదేవశాస్త్రి విరచితము. సమస్తమూలికల ఉత్పత్తిస్వరూపములు, రసక్రియవిపాకములు, గుణగతులు, గొప్ప ఔషధయోగములు అభివర్ణింపబడినవి. ఇంగ్లీషువైద్యులు అనుసరించియు గుణములు ప్రయోగములు తెలుపబడినవి.

వలయువారు సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి అని వ్రాయండి.

THE
ROYAL INDIAN NAVY
NEEDS—

MECHANICAL ENGINEERS

GOOD JOBS, WITH
GOOD PROSPECTS, FOR THE RIGHT MEN

If you are an experienced Mechanical Engineer a steady job is open for you in the Royal Indian Navy. Good pay, with special allowances, free food and good prospects of promotion. Applicants must be between 18 and 30 years of age, be of matriculation standard and possess a Diploma of Certificate or have served four years apprenticeship.

Apply to the nearest TECHNICAL RECRUITING OFFICE, or write to: A.G. 2(b), RECRUITING DIRECTORATE, ADJUTANT GENERAL'S BRANCH, GENERAL HEAD-QUARTERS, NEW DELHI.

EXPERIENCED ELECTRICAL ENGINEERS AND RADIO MECHANICS, JOINERS AND MEN WHO HAVE WORKED ON SHIP CONSTRUCTION ALSO NEEDED.

కర్నాటకంలో రైల్వేస్టేషనులపై దాడి

అహమదాబాదులో పోలీసు కాల్పులు

షోలాపూరులో బాంబులు

(అసోసియేటెడ్ ప్రెస్)

హుబ్లీ, అక్టోబరు 31:—

కర్నాటకంలో హుబ్లీ-పూనా సెక్షనులో నాలుగు రైలుస్టేషనులమీద గత 24 గంటలలోను సాయుధులైన ప్రజలు దాడి చేశారని అధికారులు ప్రకటించారు.

నిన్న మధ్యాహ్నం నూరుమంది సుశిక్షిలు రైలుస్టేషనుమీద దాడిచేశారు. స్టేషనుకు నిప్పుపెట్టారు.

నిన్నను అర్ధరాత్రివేళ ఆయుధములను ధరించిన ప్రజలు చాలామంది తీవ్రఘట్టి రైలుస్టేషనుమీద దాడిచేశారు. గాని దానికి నష్టం అధికంగా కలగలేదు.

నిన్నను చాలామంది ప్రజలు గుంజారైలు స్టేషనుకు చాలా అధికమైన నష్టం కలిగింది. వారు స్టేషనుమాస్టరు యింటిలో దూరి కొన్ని సామానులను తీసుకొని పోయారు. అక్కడ అసిస్టెంటు స్టేషనుమాస్టరును యిద్దరు టపాబంట్రోతులను యిద్దరు పోలీసు కనిస్టేబులను తాళ్లతో కట్టేశారు. ప్రజలందరు వెళ్లిపోయిన తరువాత హుబ్లీ-పూనా యెక్స్‌ప్రెసు ప్రయాణ సుంజాస్టేషనుకు వచ్చింది. గార్డు వారినందరిని విడిపించాడు. అప్పుడు అసిస్టెంటు స్టేషనుమాస్టరు యీ సంగతుల నన్నిటిని గార్డుతో చెప్పాడు.

మరి ఒక స్టేషనుకు నిప్పు

హుబ్లీ, గడగు సెక్షనులో హులుకోటి రైలుస్టేషనుమీద నిన్నరాత్రి కొంతమంది ప్రజలు దాడిచేశారు. వారు స్టేషనుకు నిప్పుపెట్టారు. స్టేషనులో కొంతభాగం తగలబడింది.

బెంగాలు:

టపా పెట్టెలకు నిప్పు

కలకత్తా, నవంబరు 1:—

ఈ వారాన కలకత్తాలో అహీరిటోలా, స్ట్రీటులో ఒక యువకుడు మండుతువున్న వకగుడ్డపేలికను వక టపాపెట్టెలో పడేస్తుండగా పోలీసువారు అతనిని అరెస్టుచేశారు.

నిన్నరాత్రి కొందరు కలకత్తాలో వుల్టాదంగీ పోస్టాఫీసులో మండుతూవున్న వస్తువులను పడేశారు. అందువల్ల వకకిటికీ తగలబడింది.

సారాదుకాణాలమీద దాడి

గత నెల 30 వ తేదీరాత్రి పన్నెండు మందికలకత్తాలో బవుబజారులో వక దేశవాళీ సారాదుకాణంలో చొరబడి చాలా సారాబుడ్లను పగులగొట్టారు. దుకాణదారుని పెట్టెలోవున్న రూపాయిలను తీసుకొనిపోయారు. దుకాణదారుని బెదరించుటకు ఫిరంగి టపాకాయలను కాల్చారు.

కలకత్తాలో లోవరు సర్కులరురోడులో కొందరు వక విదేశీసారాదుకాణంలో చొరబడి సారాసీసాలను పగులగొట్టారు. దుకాణదారుని బెదరించుటకు ఫిరంగి టపాకాయలను కాల్చారు.

ముగ్గురు భారతసైనికులకు శిక్ష

కలకత్తా, అక్టోబరు 31:—

బెంగాలులో ఒక గ్రామంలో ప్రజలకున్న ముగ్గురు భారతసైనికులు లూటీకున్నకొట్లాట జరిగింది. సైనికులు తుపాకులను కాల్చినందున గ్రామస్థులలో యిద్దరు చనిపోయారు. వీరిమీద పోలీసువారు కేసు చేశారు. కలకత్తాలో సెషన్సుకోర్టులో విచారణ జరిగింది. వీరి ముగ్గురికి చెరి పదేళ్లు కఠినశిక్ష వేయబడెను.

కలకత్తా, అక్టోబరు 31:—

కలకత్తాలో ఆరుచోట్ల తపాలపెట్టెలు కాల్చివేయు యత్నములు జరిగెను. జనరలు పోస్టాఫీసువద్ద ఒక తపాలపెట్టె స్టిరపుపంపుతో ఆర్పివేయబడెను. కొన్ని ఉత్తరాలు తగలబడ్డాయి.

సింధురాష్ట్రం:

మంత్రియింటివద్ద పికెటింగు: శిక్షలు

కరాచీ, నవంబరు 1:—

సింధు హిందూమంత్రి డాక్టరు హేమచంద్రదాసుగారి యింటివద్ద పికెటింగు చేసినందుకు ముగ్గురు యువతులకు కరాచీ మేజస్ట్రేటు చెరి రు 30 లు జుర్మానా లేక చెరి అయిదువారాలు ఖైదు వేశాడు.

ఉత్కళం:

నల్లమందు గంజాయి దుకాణాలవద్ద స్త్రీల పికెటింగు

గంజాం, నవంబరు 1:—

ఉత్కళంలో గంజాంలో వుత్కళ అసెంబ్లీ సభ్యురాలు శ్రీమతి ఏ. లక్ష్మీబాయి గారున్ను, మరి ముగ్గురు స్త్రీలున్ను మొన్న నల్లమందు గంజాయి దుకాణాలవద్ద శాంతంగా పికెటింగు చేశారు.

బొంబయి:

ఒకబాంబు

బొంబాయి, నవంబరు 1:—

బొంబాయి మేకు మెమిను స్ట్రీటులో యీవాళ పొద్దున్న మహాజనసంఘంవారి కచేరీలో నవుకరు తుడుస్తూవుండగా వానికి వకబాంబు కనబడింది. అది పేలలేదు.

షోలాపూరులో బాణసంచాను అమ్మకూడదు

పూనా, అక్టోబరు 31:—

"నేడు మొదలు డిశంబరు 31వ తేదీవరకు షోలాపూరులో బాణసంచాను ముందుగా నా అనుమతిని పొందకుండా యెవరు అమ్మగూడదు." అని షోలాపూరుజిల్లా మేజస్ట్రేటు నేడు ప్రకటించాడు.

ఢిల్లీ:

ఎక్సటరనుమెంటు ఉత్తరువు

ఢిల్లీ, నవంబరు 1:—

సేవాగ్రామం ఆశ్రమంలోవుండే ప్రొఫెసరు భాన్సాలేగారు రిపుడు ఢిల్లీలోవున్నారు. వీరు మూడు గంటలలోగా ఢిల్లీనుంచి వెళ్లిపోవాలని నేడు ఢిల్లీ చీఫు కమీషనరు ప్రొఫెసరుగారికి నోటీసు పంపాడు.

గుజరాతు:

అహమదాబాదులో పోలీసుకాల్పులు

అహమదాబాదు, నవంబరు 1:—

అహమదాబాదులో నేడు రెండు స్థలములలో ప్రజలు పోలీసువారిమీద రాళ్లు విసిరారు. వకచోట ఒకఎక్సయిజు హెడుకనిస్టేబుకు గాయాలు తగిలాయి. మరి ఒకచోట కూడా ప్రజలు పోలీసువారిమీద రాళ్లు విసిరారు. ఈ రెండు స్థలములలోను పోలీసువారు రెండుసారులు తుపాకిని పేల్చారు. ప్రజలలో యెవరికి గాయాలు తగలలేదు.

ఒకచోట యిద్దరు యువకులను పోలీసువారు తరుముకొని వెళ్లి వారిని అరెస్టుచేశారు.

నేడు అహమదాబాదులో రెండువూరేగింపులు బయలుదేరాయి. పోలీసువారు రాగానే ప్రజలు పారిపోయారు.

మహారాష్ట్రం:

షోలాపూరులో బాంబులవ్రేలుడు

పూనా, నవంబరు 1:—

గత 30 వ తేదీ మధ్యాహ్నం షోలాపూరులో కొత్తహైస్కూలు ఆవరణలో వక బాంబు పేలింది. కొంతమంది విద్యార్థులకు స్వల్పంగా గాయాలు తగిలాయి.

ఆసమయంలోనే హరిభాయి దేవకరను హైస్కూలు ప్రధానద్వారంవద్ద రెండవ బాంబు పేలింది. ముగ్గురు విద్యార్థులకు గాయాలు తగిలాయి. వారిని హాస్పిటలుకు పంపించారు.

మరి రెండుగంటలకు మంగళవారపు పేటలో వక దేవాలయంవద్ద మూడవబాంబు పేలింది. ఎవరికి గాయాలు తగలలేదు.

ఆసామువిమానదాడిలో శత్రునష్టాలు

అమెరికా సైనికాధికారుల ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 1:—

అమెరికాసైనికాధికారులు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

అక్టోబరు 28 తేదీన చాల శత్రుఫైటర్లను బాంబర్లను ఆసాము ప్రాంతమునందలి మనవిమానాశ్రయములపై దాడి గావించెను. మన ఫైటరు విమానములు శత్రువు నడ్డగించి, పోరాడి, రెండు శత్రువిమానములను నాశముచేసెను. బహుశః మరియొక శత్రువిమానము నాశమైయుండును. ఇంకా ఆరు చెడిపోయెను. లెఫ్టినెంటు కర్మిట్ హిండ్సుగారొక ఫైటరును, ఒక బాంబరును నాశము గావించిరి. లెఫ్టినెంటు జాక్‌లియాంటిస్ బహుశః ఒకవిమానమును కూల్చియుండును. లెఫ్టినెంటు విలియమ్సు రోడ్జర్సు ఇతరుల సహాయములేకుండ కనంతటతాను ఒక శత్రుబాంబరు దళముపై విజృంభించి మూడు విమానములను చెడగొట్టెను. లెఫ్టినెంటు లియొనార్డు సిక్సు ఒక ఫైటరును, ఒక బాంబరును చెడగొట్టెను. లెఫ్టినెంటు వర్జిల్ బర్జి ఒక బాంబరును చెడగొట్టెను.

భూమిమీదనున్న యంత్రసామగ్రికి కలిగిన నష్టము స్వల్పము. భూమిమీదగాని ఆకసములోగాని మనవిమానములకెట్టి నష్టము కలగలేదు. (అ. ప్రె.)

లండను, నవంబరు 1:—

మిత్రమండలివిమానాలు హాలెండుమీదికి, ఉత్తరఫ్రాంసు మీదికి యీ ఉదయం, మధ్యాహ్నంపోయి అక్కడ ఫ్యాక్టరీమీద, విమానస్థావరాలమీద బాంబులనువేసెనన్నిన్న ఒకబాంబరు, ఒకఫైటరు కనబడలేదన్నిన్న ఆదివారం విమానశాఖ మంత్రివర్గప్రకటనలో గలదు.

యిగారున్ను, మరి ముగ్గురు స్త్రీలున్ను మొన్న నల్లమందు గంజాయి దుకాణాలవద్ద శాంతంగా పికెటింగు చేశారు.

బొంబయి:

ఒకబాంబు

బొంబాయి, నవంబరు 1:—

బొంబాయి మేకు మెమిను స్ట్రీటులో యీవాళ పొద్దున్న మహాజనసంఘంవారి కచేరీలో నవుకరు తుడుస్తూవుండగా వానికి వకబాంబు కనబడింది. అది పేలలేదు.

షోలాపూరులో బాణసంచాను అమ్మకూడదు

పూనా, అక్టోబరు 31:—

"నేడు మొదలు డిశంబరు 31వ తేదీవరకు షోలాపూరులో బాణసంచాను ముందుగా నా అనుమతిని పొందకుండా యెవరు అమ్మగూడదు." అని షోలాపూరుజిల్లా మేజస్ట్రేటు నేడు ప్రకటించాడు.

ఢిల్లీ:

ఎక్సటరనుమెంటు ఉత్తరువు

ఢిల్లీ, నవంబరు 1:—

సేవాగ్రామం ఆశ్రమంలోవుండే ప్రొఫెసరు భాన్సాలేగారు రిపుడు ఢిల్లీలోవున్నారు. వీరు మూడు గంటలలోగా ఢిల్లీనుంచి వెళ్లిపోవాలని నేడు ఢిల్లీ చీఫు కమీషనరు ప్రొఫెసరుగారికి నోటీసు పంపాడు.

గుజరాతు:

అహమదాబాదులో పోలీసుకాల్పులు

అహమదాబాదు, నవంబరు 1:—

అహమదాబాదులో నేడు రెండు స్థలములలో ప్రజలు పోలీసువారిమీద రాళ్లు విసిరారు. వకచోట ఒకఎక్సయిజు హెడుకనిస్టేబుకు గాయాలు తగిలాయి. మరి ఒకచోట కూడా ప్రజలు పోలీసువారిమీద రాళ్లు విసిరారు. ఈ రెండు స్థలములలోను పోలీసువారు రెండుసారులు తుపాకిని పేల్చారు. ప్రజలలో యెవరికి గాయాలు తగలలేదు.

ఒకచోట యిద్దరు యువకులను పోలీసువారు తరుముకొని వెళ్లి వారిని అరెస్టుచేశారు.

నేడు అహమదాబాదులో రెండువూరేగింపులు బయలుదేరాయి. పోలీసువారు రాగానే ప్రజలు పారిపోయారు.

మహారాష్ట్రం:

షోలాపూరులో బాంబులవ్రేలుడు

పూనా, నవంబరు 1:—

గత 30 వ తేదీ మధ్యాహ్నం షోలాపూరులో కొత్తహైస్కూలు ఆవరణలో వక బాంబు పేలింది. కొంతమంది విద్యార్థులకు స్వల్పంగా గాయాలు తగిలాయి.

ఆసమయంలోనే హరిభాయి దేవకరను హైస్కూలు ప్రధానద్వారంవద్ద రెండవ బాంబు పేలింది. ముగ్గురు విద్యార్థులకు గాయాలు తగిలాయి. వారిని హాస్పిటలుకు పంపించారు.

మరి రెండుగంటలకు మంగళవారపు పేటలో వక దేవాలయంవద్ద మూడవబాంబు పేలింది. ఎవరికి గాయాలు తగలలేదు.

శ్రీ రుక్మిణిదేవిగారి భరతనాట్యం

భరతనాట్య పునరుద్ధరణకు పూనుకొన్నవారిలో శ్రీమతి రుక్మిణీదేవిగారు ప్రత్యేక ప్రశంసార్హులు. ఉదయశంకర్, మేనక, గోపినాథ్ మొదలగువారివలె శ్రీ రుక్మిణిదేవి కూడా స్వయంగా ఈ కళ నభ్యసించి, స్వయంగా కళాప్రదర్శనా లిస్తూ, ఇతరులకు శిక్షణ గఱపుతూ దక్షిణదేశంలో భరతనాట్య పునరుద్ధరణకు, తత్కళావ్యాప్తికి విశేషంగా పాటుబడుతున్న విదుషీమణి. ఇట్టిప్రముఖుల నిరంతరకృషివల్ల నాట్యకళ అచిరకాలంలోనే పూర్వపుటౌన్నత్యదశను పొందగల దనటానికి సందేహంలేదు.

ఈ నవంబరు 7 తేది మ్యూజియం థియేటరులో శ్రీ రుక్మిణీదేవిగారి నాట్య ప్రదర్శనం జరుగుతుంది.

దీపావళి పండుగ

మదరాసులో దీపాల సౌకర్యాలు

గత సంవత్సరమువలెనే యీ మారు కూడా దీపావళి పండుగకుగాను దీపాల నియమాలను తాత్కాలికముగా నవంబరు 5 నుండి 8 వ తేదీ వరకు సడలించుటకు ప్రభుత్వము నిశ్చయించియున్నది. ఇండ్లలోను, వ్యాపారస్థలములలోను, దేవాలయము మున్నగు చోట్లలోను ఏలాటి నిర్బంధము లేకుండా దీపాలు ప్రకాశవంతముగా పైన తెలిపిన రోజులలో పెట్టుకోవచ్చును. సముద్రతీరమున మాత్రము దీపాల నిర్బంధాలు వెనుకటివలెనే యుండును. వీధి దీపాల నియమాలు బండ్ల దీపాలయొక్క నియమాలు యథారీతిగ నుండ గలవు. హఠాత్తుగా ఉపద్రవపరిస్థితి ఏర్పడే యడల దాడి హెచ్చరిక వినగానే దీపాలు ఆర్పవలసి యుండును. ఇప్పటి నిర్బంధాలు నవంబరు 5 వ తేదీ వరకును అటుతరువాత నవంబరు 9 వ తేది నుండి యుండును.

ఉద్యోగుల మార్పులు

శ్రీ ఇ. ఎతిరాజులు నాయుడుగారు హోస్పేటనుండి గుంటూరు జనరలు డిప్యూటీ కలక్టరుగ నియమింపబడిరి.

జె. బి. పింటోగారు మదరాసు సిటీ సివిలు కోర్టు జడ్జిగ, ఆర్కాటు జిల్లా జడ్జిగా నియమింపబడిరి.

ఆర్. ఎం. ఎతిరాజులుగారు కడపగ్రెయిను కంట్రోలు ఆఫీసరు గుంటూరు జనరల్ డిప్యూటీ కలెక్టరుగా నియమింపబడిరి.

ఎస్. బి. అప్పారావుగారు, డెవలపుమెంటుశాఖ అసిస్టెంటు కార్యదర్శి నవంబరు 29 తేదీవరకు సెలవొసంగబడిరి. సూపరింటెండెంటు సి. వెంకటరమణరావుగారు వారిస్థానే నియమింపబడిరి.

డా॥ వీరసింగి చిన్నప్పగారు, ఆరోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరెసు. నవంబరు 4 నుండి 20 రోజులు సెలవొసంగబడిరి.

బళ్ళారికి అదనపు జిల్లామునసబు

బళ్ళారి జిల్లా మునసబు కోర్టుకు మరొక జిల్లా మునసబును నియమించుటకు ప్రభుత్వమువారు సాంకుసునుచేసిరి.

రాకపోకలు

మదరాసు, నవంబరు 2:—

దివాన్ బహదూర్ సి. ఎస్. రత్నసభాపతిముదల్యారు, రావు బహదూర్ సి. గోపాలమీనన్ గార్లు బొంబాయినుండి నిన్న సాయంత్రం చెన్నపురికి తిరిగివచ్చిరి.

వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ పి. హెచ్. రామిరెడ్డిగారు నిన్నరాత్రి కోయంబత్తూరుకు వెళ్లిరి.

మదరాసు గవర్నరుగారు

మదరాసు, నవంబరు 1:—

మదరాసు గవర్నరుగారు బెంగుళూరు నుండి విమానంలో నేడు చెన్నపురికి వచ్చిరి.

దేరాడన్ సైనికకళాశాల

మదరాసు, నవంబరు 2:—

డేరాడన్ వేల్సు యువరాజు భారతీయ సైనిక కళాశాలలో చేరేందుకు దరఖాస్తు అందజేయు తేదీ నవంబరు 20 తేది వరకు పొడిగింపబడెనని మదరాసు ప్రభుత్వ ప్రకటన జెలుపుచున్నది. తరగతులు 1943 జనవరి 20 తేది నుండి ప్రారంభమగును. ఈకాలేజిలో చేరేవారిలో ఒకనికి ఉపకారవేతన మివ్వబడును. (అ. ప్రె.)

పి. టి. లీ చెంగల్వరాయనాయకరు ఉచిత ఆయుర్వేద వైద్యశాల

పై వైద్యశాలలో గత సెప్టెంబరు మాసములో 1825 మందిరోగులు చికిత్సపొందిరి.

USE
"సూర్యని మార్కు" గొడుగులు
ఉపయోగించుడు
సేత్ నాగ్‌జి పురుషోత్తం అండ్ కో,
3/21, చెనాబజారు - మదరాసు.

గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

ఆరుదైన అరేబియాదేశపు రహస్యం. సత్యం, తత్వజ్ఞానంతో నిబిడీకృతమైంది. ఒక్కమోతాదుతో మీకు దాని శక్తిసామర్థ్యాలు తెలుస్తవి. దీనిని వాడి లాభం పొందండి.

ప్రతిచోట దొరకును. అహ్మదాంజన్ డిపో, బెజవాడ.

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయనను మా "అమెరికన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయకుండనుండు కెమికల్ బంగారము యివొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యి "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజతచెవిపోగులు, 2 చేతి ఉంగరములు గల ఒక శాంపిలు సెట్టును, యీ తగ్గింపు తీసివేయకమును పేర్వాసుకొనువారికి పంపుదుము. ఉచితము:—బొమ్మల క్యాటలాగు ఉచితముగా పంపబడును. 4 (2.94)

NEW GOLD SUPPLY COMPANY,
(A.Pt.M.) P. B. No. 232, LAHORE.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY Ltd.

బొంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)
భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.
గత 70 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:
బొంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

పరుల సహాయం కోరడం అనుచితం

మన సమస్యలను మనమే పరిష్కరించుకొనవలెను

డాక్టరు అంబేద్కరు ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 31:—

'అట్లాంటిక్ ఛార్టరు మానవకోటికి కంతటికి వర్తిస్తుంది' అని అధ్యక్షుడు రూజ్వెల్టుగారు చేసిన ప్రకటనను గురించి మీ అభిప్రాయమేమని భారతప్రభుత్వ కార్మిక సభ్యులైన డా॥ అంబేద్కరుగారిని పత్రికావిలేఖరి అడుగగా "ఈకాగితపు ప్రకటనలను గురించి కలవరం చెందటంవల్ల ప్రయోజనం ఏమాత్రం లేదు—ఆ ప్రకటనలను ఛార్టరు అంటే అనవచ్చు, మీ యిష్టం—ఈ ఘనమైన ఛార్టరులు కాగితపు ముక్కలుగా ఎన్నడు మారిపోతవో మన కెన్నడూ తెలియవు." అని అంబేద్కరుగారనన్నారు.

రెండు ముఖ్యాంశాలు

అదేవిధంగా, మాటలకు, చేతలకు భేదం కనిపెట్టేందుకై ప్రజల నైతికశక్తిని పరీక్షించి ప్రయోజనం లేదు. ఏమంటారా, నైతికవిషయంలో పరిపూర్ణులెవ్వరూ లేరు. స్వాతంత్ర్యంకోసం పాటుపడుతూ వుండే పరాధీనప్రజలు స్వాతంత్ర్యానికి ప్రబల శత్రువులు. నిజమైన ఛార్టరుకు రెండు విషయాలు ప్రధానం. (1) ప్రజలకు జయించవలెననే పట్టుదల. (2) ఇతరులకు హానికలుగకేయని హక్కులను మనం కోరటం. ఈ రెంటూ సమకూరినయెడల ఉద్యమం విఫలమౌతుందనే భయమక్కరలేదు.

అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుకూ, ఛాంగ్‌కైషేకుకూ, ఇండియాకు స్వాతంత్ర్యం ఇప్పించవలసిందిగానూ, బ్రిటిషు వారిచేత వొప్పించవలసిందిగానూ దీనంగా విజ్ఞప్తులు చేసుకోటంకంటె భారతీయులకు అవమానకరమైన విషయం మరొకటిలేదు. ఈ విజ్ఞప్తులవల ఈషణ్మాత్రమైన ప్రయోజనం వుండదు.

తమసమస్యలను పరిష్కరించమని భారతీయులు పరులనుకోరటం అనుచితము, అమర్యాదకరమూ. మిత్రరాజ్యాలవారు భారతప్రజలకు న్యాయం కలుగజేయవలెనని ఆతురులుగా లేరు. యుద్ధనిర్వహణకు ఇండియా శాంతియుతంగావుండటం వారికి చాలా అవసరం. వారి ముఖ్యోద్దేశం యుద్ధంలో విజయం బడయటం. ఇండియాకు స్వాతంత్ర్యం అనేది నిమిత్తమాత్రం. అలాంటి సందర్భంలో మిత్రరాజ్యాల వారు సూచించిన భారతపరిష్కారం ఇప్పుడు మనం అంగీకరించినా, వెనుక చింతించవలసివుంటుందేమో!

భారతీయులు తమ సమస్యలను తామే పరిష్కారం చేసుకోటం అభిలషణీయం. ఇది భారతీయులభాగ్యత.

ఈ పరిష్కారానికి లోబడి నడుచుకోవలసిన వారు, జీవించవలసినవారు భారతీయులేగాని, చైనావారు కారు, అమెరికనులూ కారు. ఇతరులు ఎంత సదుద్దేశప్రేరితులయినప్పటికీ, పరులచేత సూచింపబడిన పరిష్కారం మన అంగీకారం లేకుండా మన తలలపై కట్టిపెట్టబడింది అవుతుంది.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.